జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 24 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 200 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేనే..

**పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపుదాడులు**
**నా జోక్యంతో ఆ యుద్ధాన్ని నిలిపివేశా**
**ఐరాస సర్వసభ్య సమావేశంలో ట్రంప్**

న్యూఢిల్లీ, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన

మిగతా 12లో..

## వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

**ఎక్స్ వేదికగా కిషన్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్

మిగతా 2లో..



# నిధులు ఎందుకు ఇవ్వరు?

## కుంభమేళా చేసుకున్న పుణ్యమేంది?
## మేడారం చేసుకున్న పాపమేంది?

- ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
- కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

ములుగు, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే

మిగతా 12లో..



అసలైన అభివృద్ధి అంటే గిరిజనుల జీవనస్థితి మెరుగుపరచడమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గిరిజనులకు అదనంగా 22 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని అని తెలిపారు. దశాబ్దాలపాటు గిరిజనులకు అన్యాయం జరిగిందని, తాము సరిదిద్దాలని భావించామని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం, పాలనలో గిరిజన బిడ్డలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతిపత్రాలను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు ఆ దస్త్రాలపై ఆమె సంతకం పెడుతోందని వెల్లడించారు. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేదని, నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్న సీఎం రాతి కట్టడాలు కూడా వందల ఏళ్లు నిలబడి ఉంటాయని అన్నారు.

## రెవెన్యూ మిగులు రాష్ట్రంగా
# తెలంగాణ

- రూ. 5,944కోట్ల మిగులుతో 7వ స్థానం
- 2022-23 ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదిక
- 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులుగా గుర్తింపు
- 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉన్నట్లు గుర్తింపు




హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37,263 కోట్లతో

మిగతా 12లో..

## పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

హైకోర్టులో సవాల్ చేసిన స్మితా సబర్వాల్

వాదనలు వినకుండా చర్యలకు సిఫారసులా?

కాళేశ్వరం అనుతమలు చట్టపరంగానే జారీ

**సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్**



హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన

మిగతా 12లో..

## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

**మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**

నిజామాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్‌ను అభివృద్ధి చేశానని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నో విధాలుగా నియోజకవర్గానికి నిధులు తీసుకుని

మిగతా 12లో..

## డీసీసీ అధ్యక్షుల నియామకంపై కసరత్తు

హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియను సీరియస్‌గా ప్రారంభించడానికి ముందుగా 22 మంది పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ నియామక ప్రక్రియలో జిల్లా స్థాయి బాధ్యతలు పరిశీలకులకి అప్పగించబడ్డాయి. ప్రత్యేకంగా

మిగతా 12లో..

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

**లక్షల కోట్లు అప్పులుచేసి ఆగంచేసారు**
**మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



ఖమ్మం, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు


మిగతా 12లో..

# మేమంతా గిరిజనేతరులమే

మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు

మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన

స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

మిగతా 12లో..

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

**విచారణకు స్వీకరించిన సీజే ధర్మాసనం**

హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి

మిగతా 12లో..

# మావోయిస్టుల్లో విభేదాలు..

- మల్లోజుల వేణుగోపాల్ పై ఆరోపణలు
- మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక చర్యలు
- ఆయుధాలు అప్పగించాలని హెచ్చరిక..!!
- తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ లేఖ



హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): తెలంగాణ మావోయిస్టు పార్టీ సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి ఇటీవల పార్టీ మార్గదర్శకతకు విరుద్ధంగా ప్రకటించిన ప్రకటన తర్వాత కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. భూపతి తన లేఖలో మావోయిస్టు సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమించేందుకు సిద్ధమని, ఆయుధాలను వదిలేస్తామని తెలిపినప్పటికి, కేంద్ర కమిటీ దీనిని పార్టీ నిర్ణయం కాదని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేసింది. భూపతి వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని

మిగతా 12లో..

# సంపాదకీయం

## భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాల్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధాలు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సింధూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సింధూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈ బ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వ చేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

# నిధులు ఎందుకు ఇవ్వరు?

మొదటిపేజీ తరువాయి..

పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉ ండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ



పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉ ండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుం టున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు.

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం కుట్ర

హైదరాబాద్,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసే కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలోని కుల గణన సర్వే పూర్తి వివరాలు బయటపెట్టడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఉన్న చోట రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆమె ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ప్రకటించే లోపే కులగణన సర్వే వివరాలు వెల్లడించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. హడావిడిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తే బీసీలకు అన్యాయం చేసినట్టే అని వ్యాఖ్యానించారు. గ్రామపంచాయతీల వారీగా కుల గణన వివరాలు వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పని చేస్తుందని, రిజర్వేషన్ల పెంపు సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కొన్ని నెలల కిందటే కులగణన సర్వే వివరాలు వెల్లడించింది. ఏ కులం, మతానికి చెందిన వారు తెలంగాణలో ఎంత మంది ఉన్నారో లెక్కలు అసెంబ్లీ వేదికగా సైతం తెలిపింది. అయితే కుల గణన సర్వేను రాష్ట్ర ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. కొన్ని రోజుల కిందట బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దీక్ష చేశారు. తరచుగా బీసీ సంఘాల నేతలను కలిశారు. అన్ని పార్టీల నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం మద్దతు తెలపాలని కోరారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు వివరాలు సమర్పించాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతో పాటు గ్రామ సర్పంచ్ ఎన్నిలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలు సమర్పించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. సంబంధిత అధికారులు రూపొందించిన జాబితా, వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించారు. జులై నెలలో హైకోర్టు సెప్టెంబర్ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి డెడ్ లైన్ ఇవ్వడం తెలిసిందే.

## భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది నేనే..

మొదటిపేజీ తరువాయి..

వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితి (యూఎన్) సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, భారత్,పాకిస్తాన్ యుద్ధాన్ని తానే ఆపానని పునరుద్ఘాటించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు జరపగా, రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో యుద్ధం మొదలయ్యే అవకాశం ఉన్నప్పటికీ, తన జోక్యంతో ఆ యుద్ధాన్ని నిలిపివేశానని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ఇదే విషయాన్ని గతంలో పలుమార్లు చెప్పినప్పటికీ, తాజాగా యూఎన్ వేదికపైనే మరోసారి స్పష్టం చేశారు. భారత్%-%పాక్ యుద్ధమే కాకుండా, ఇజ్రాయెల్%-%ఇరాన్, కాంబోడియా%-%థాయ్‌లాండ్, కొసోవో%-%సెర్బియా, కాంగో%-%రువాండా, ఈజిప్ట్%-%ఇథియోపియా, ఆర్మేనియా%-%అజర్‌బైజాన్ మధ్య జరిగిన ఘర్షణలను కూడా తానే ఆపానని ట్రంప్ చెప్పారు. కేవలం ఏడు నెలల్లో ఏడు యుద్ధాలను ఆపిన నాయకుడిగా తనను తాను పేర్కొంటూ, ఇది తనకు గౌరవ కరమైన విషయమని వ్యాఖ్యానించారు. యుద్ధాలు ఆగేలా చేయడంలో ఐక్యరాజ్యసమితి ఎలాంటి సహకారం అందించలేదని, తమవంతు చర్య తీసుకోకపోవడం బాధాకరమని ట్రంప్ విమర్శించారు. ఆయా దేశాధినేతలతో నేరుగా చర్చించి తానే మధ్యవర్తిత్వం చేశానని తెలిపారు. ఈ సందర్భంగా భారత్‌పైన మరోసారి విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా భారత్, చైనా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని ట్రంప్ తప్పుబట్టారు. రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేయడం వల్ల ఉక్రెయిన్‌పై యుద్ధానికి సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. నాటో దేశాలు కూడా రష్యాపై తగిన ఆంక్షలు విధించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఆర్థిక విషయాలపై మాట్లాడుతూ.. అమెరికా ప్రస్తుతం స్వర్ణయుగంలో ఉందని ట్రంప్



అన్నారు. వ్యాపారం చేసుకోవడానికి అమెరికా ప్రపంచంలోనే ఉత్తమ దేశమని, అమెరికా సరిహద్దులు, ఆర్థిక వ్యవస్థ, సైనిక శక్తి మరింత బలపడుతున్నాయని చెప్పారు. సుంకాలు, ఆంక్షలు సరైన విధంగా ఉపయోగిస్తే రక్తపాతం త్వరగా ఆగిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. యూరప్ దేశాలు కూడా అమెరికాతో కలిసి పనిచేస్తే యుద్ధాలు నిమంత్రించవచ్చని సూచించారు.అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి తన సామర్థ్యాన్ని వృథా చేసుకుంటోందని, అవసరమైన సమయంలో ఎలాంటి సహకారం అందించడం లేదని మరోసారి విమర్శించారు. పాలస్తీనా రాష్ట్ర హోదాకు సంబంధించిన ప్రతిపాదనను తిరస్కరించిన ట్రంప్, గాజా యుద్ధం వెంటనే ఆగాలని కోరారు. బందీలను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని కూడా సూచించారు.ప్రసంగం మధ్యలో టెలిప్రాంప్టర్ పనిచేయకపోవడంతో ఒకింత గందరగోళం ఏర్పడినా, తాను ఆ సాంకేతిక సమస్యలతో సంబంధం లేకుండా మాట్లాడగలనని ట్రంప్ చమత్కరించారు. తాను యుద్ధాలను ఆపిన నాయకుడిగా గుర్తింపు పొందడం గౌరవంగా భావిస్తున్నానని ఆయన వ్యాఖ్యలు మరొక సారి చర్చనీయాంశంగా మారింది.

## రెవెన్యూ మిగులు రాష్ట్రంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19,865 కోట్లు, ఒడిశా రూ. 19,456 కోట్లు, ఝార ండ్ రూ. 13,564 కోట్లు, కర్ణాటక రూ. 13,494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ.8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ.5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.4,091 కోట్లు, గోవా రూ.2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉ న్నాయి.ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉ ంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉ ండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు.

## వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్‌లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉ ద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉ ంటుంది.

**పత్రిక ప్రకటన**

ప్రజలకు తెలియజేయబడునది ఏమనగా - నా క్లయింట్ **శ్రీ జమీర్‌ఉద్దీన్ షేక్, శర్ఫుద్దీన్ షేక్ గారి కుమారుడు,** పెదపల్లి జిల్లా, రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో సర్వే నంబరు 204/Bలో ఉన్న 300 చదరపు గజాలు (250.83 చ. మీటర్లు) విస్తీర్ణం గల స్థలంలో గల ఇల్లు నెం.3-73/6AB పై హౌస్ మార్ట్‌గేజ్ రుణం పొందుతున్నారు. ఈ క్రమంలో, ఆయన వద్ద ఉన్న క్రింది అసలు లింక్ రిజిస్టర్డ్ సేల్ డీడ్లు ప్రయాణ సమయంలో కోల్పోయినట్లు తెలియజేయబడుచున్నది:

1. డాక్యుమెంట్ నెం.2231/2017, తేదీ 28-11-2017, ఎస్ఆర్ఓ మంథని వద్ద రిజిస్టర్ చేయబడినది (మెండె సత్యనారాయణ గారు - మెండె లచ్చయ్య గారికి)
2. డాక్యుమెంట్ నెం.2188/2019, తేదీ 31-07-2019, ఎస్ఆర్ఓ మంథని వద్ద రిజిస్టర్ చేయబడినది (మెండె లచ్చయ్య గారు - ముస్త్యాల రాజమౌళి గారికి)

ఈ పత్రాలు కేశనపల్లి గ్రామం నుండి ముత్తారం గ్రామంలోని జిరాక్స్ సెంటర్‌కు వెళ్తూ ప్రయాణంలో తప్పిపోయినవి.

ఎవరికైనా పై డాక్యుమెంట్ల అసలు ప్రతులు దొరికినట్లయితే, వాటిని క్రింది చిరునామాకు అందజేయగలరు. అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

అలాగే, ఎవరికైనా ఈ ఆస్తి పైన లేదా కోల్పోయిన పత్రాలపై హక్కులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, వాటిని సంబంధిత ఆధారాలతో కలిపి ఈ ప్రకటన వెలువడిన నాటినుంచి ఒక వారం లోపు క్రింది చిరునామాకు తెలియజేయగలరు. లేనిపక్షంలో, నా క్లయింట్ రుణ సంబంధిత ప్రక్రియను కొనసాగించును.

**మండల సునీల్ కుమార్ రెడ్డి**
అడ్వకేట్
ఇంటి నెం.3-7-41, శ్రీరాం నగర్,
పెద్దపల్లి టౌన్ & జిల్లా
మొబైల్: 9866112209

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు

- సామాన్యుల సంక్షేమమే బిజెపి ధ్యేయం
- ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి) :** సామాన్య మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయం గా భాజపా ప్రభుత్వం జీఎస్టీలో సమూల మార్పులను తీసుకొచ్చిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నా రు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబ్‌లకు తీసుకొని రావ డం, అందులోనూ సామాన్యు లు, మధ్యతరగతి ప్రజలకు ఉ పయోగపడే అనేక వస్తువుల్లో టాక్సు తొలగించడం కొన్ని వస్తువులకు 05. శాతం కుదించడం వల్ల పేదలకు మేలు జ రిగిందని ఆయన అన్నారు. వ స్తువుల ధరలు తగ్గడం వల్ల కొనుగోలు సామర్థ్యం పెరుగు తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3.25 కోట్ల మందికి ప్ర యోజనం చేకూరడంతో పాటు 35 నుంచి 40 వేల కోట్లు ఆదా అవుతుంది అని ఆయన తెలి పారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పార్ల మెం ట్ లో తీసుకునే నిర్ణయాలతో దేశం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నా రు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజల కు మేలు జరుగుతుంటే కొన్ని పార్టీలు గగ్గోలు పెడుతున్నా యని, రాష్ట్రాల ఆదాయం త గ్గుతుందని రాద్ధాంతం చేస్తు న్నారని, జీఎస్టీ ని సరళీకృతం చేస్తున్న సమయంలో ధరలు పెరిగాయని, విమర్శించిన పా ర్టీలే నేడు మరోలా అంటున్నా యని ఆయన అన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన సా మాగ్రి ధరలు తగ్గడం వల్ల పేద లకు వ్యవసాయ రంగంలో రై తులు ఉపయోగించే పనిము ట్ల ధరలు తగ్గడం వల్ల అనేక మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని ఆయన అన్నారు. ప్రపంచంలోని పలు దేశాలు ఆ ర్థిక మాంద్యంతో కొట్టుమిట్టా డుతున్న తరుణంలో ప్రధాన మంత్రి పేదల సంక్షేమమే ల క్ష్యంగా ధరలు తగ్గింపును చేప ట్టడం అభినందనీయమని ఆ యన అన్నారు. జీఎస్టీ వల్ల కలిగిన ప్రయోజనాలను భాజ పా కార్యకర్తలతో పాటు వ్యా పారవేత్తలు, ప్రజలకు తెలియ జేయాలని ఆయన సూచించా రు. విరుతోపాటు బిజెపి నా యకులు దినేష్ మాటోలియా, గటీకా క్రాంతి, ఆకుల ప్రవీణ్, వేద వ్యాస్, రాకేష్, గంగాధర్, భీమ్సేన్ రెడ్డి, సూర్య కిరణ్, నగేష్ రెడ్డి, మోహన్ అగర్వాల్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## అక్టోబర్ 7న వేలం పాట

- టైర్లు, బ్యాటరీలు, వాహనాల వాడిన విడిభాగాలు, వాడిన ఇంజన్ ఆయిల్ వేలం
- ఏఆర్‌హెడ్ క్వార్టర్స్ ఉదయం 10 గంటలకు ఆసక్తి గలవారు పాల్గొనాలి
- రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎంటిఓటి మురళి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని పోలీసు వాహనాల కు సంబంధించి స్పేర్ పార్ట్స్ కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ ఆదేశాల మేరకు బహి రంగ వేలం నిర్వహించనున్న ట్లు పోలీసు శాఖ రిజర్వ్ ఇ న్స్పెక్టర్ టి మురళి ఒక ప్రకట న లో తెలిపారు. ఈ సందర్భం గా అన్ సర్వీస్ అబుల్ స్పేర్ పార్ట్స్ (విడిభాగాలు) ఒక లా ట్, బ్యాటరీలు, టైర్లు, వాడిన ఇంజన్ ఆయిల్ లకు అక్టోబర్ 7 న ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బహిరంగ వేలం వేయబడు నని తెలిపారు. ఆసక్తి గలవా రు వివరాలకు రిజర్వ్ ఇన్స్పె క్టర్ టి మురళి 8712659962 ఈ నెంబర్ కు సంప్రదించగ లరని తెలిపారు.

## ఖానాపూర్‌లో ఘనంగా దుర్గ నవరాత్రులు

- శోభాయ మానంగా మండపాలు దుర్గా దీక్షలు

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఏట జరిగే దుర్గ నవరాత్రుల సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం లో ఘనంగా దుర్గా నవరాత్రులు నిర్వహించేందుకు దుర్గామాత దీక్షలు తీసుకొని ప్రత్యేకంగా శోభాయ మానమైన మండపాలను నిర్మించి అందులో దుర్గ ప్రతిమలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు నిర్వహిస్తున్నారు సోమవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో మహిళల మంగళహారతులతో దుర్గా దీక్ష పరులు భక్తులు నృత్యాలు చేస్తూ ఆయా ఆలయాలనుండి ప్రముఖ కూడల్లా నుండి ఊరేగింపుగా తీసుకొచ్చి నిలుపుకున్నారు 9 రోజుల పాటు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించి అమ్మవారిని అలంకరించి తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు గ్రామాల్లో శాంతి తొ పాటు అష్ట ఐశ్వర్యాలు సౌభాగ్యాలు కలగాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం ప్రతిష్టించి తొమ్మిది రోజుల అనంతరం మహర్నవమి మానాయి రోజు గోదావరిలో నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయా మండపాల నిర్వాహకులు తెలిపారు ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ పద్మావతినగర్ విద్యానగర్ ఇంద్రనగర్ తదితర వార్డులతోపాటు ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లిల మండల కేంద్రాలతో పాటు గ్రామ గ్రామాన దుర్గ అమ్మవారి మండపాలు ఏర్పాటయ్యాయి.

## నిజాయితీని చాటుకున్న కండక్టర్

- పోగొట్టుకున్న బ్యాగులు బాధి తురాలికి అప్పగింత
- అభినందించి సన్మానించిన అధికారులు





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** అదిలాబాదు రీజియన్ పరిధి లోని ఉట్నూర్ ఆర్టీసీ డిపోకు చెందిన ఓ కండక్టర్ తన నిజాయితీని చాటుకున్నాడు. బస్సులో తన హ్యాండ్ బ్యాగ్‌ను మరిచిపోయిన బాధితులకు తిరిగి అప్పగించి ఆ కండక్టర్‌ను అధికారులు అభినందించి సన్మానించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం ఉట్నూర్ నుండి అదిలాబాద్‌కు వచ్చిన బస్ నెంబ ర్ %జుఅ31ఎ% 0013 బస్‌లో కండక్టర్ స్వామి %జూ.శ్రీళి%. 851298 కి ఒక లేడీస్ పర్స్ దొరికింది. అందులో రూ 32000/-లు, 2.5 గ్రాములు బంగారం దొరి కింది. వెంటనే ఆ బస్సు కండక్ట ర్ ఈ బ్యాగ్ ను డిపోలో అప్ప గించారు. ఆ బ్యాగ్ యజమాని సురయ్య సీతాగొంది గ్రామం మండలం గుడిహత్నూర్ కు చెందినవారు. ఆదిలాబాద్ ఆ ర్టీసీ డివిజన్ మెనేజరు జి. ప్రతి మారెడ్డి ఈ బ్యాగ్ ను సూర య్య కి అప్పగించారు. ఈ సం దర్భంగా కండక్టర్ స్వామి ని అభినందిస్తూ శాలువాతో స న్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనే జర్ రాజశేఖర్, డిసి నారాయ ణ ఉన్నారు.

## ఉన్నగూడు..చెదరగొట్టారు మా బతుకు మీద మన్నుగొట్టి రాజ్యం ఎళుతున్నారు





- దేవుని మందిరమే...వీరికి గూడు! బరువెక్కుతున్నా ఆ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేనా?
- ఇంటిని కూల్చేశారు.. న్యాయం చేయాలని బాధిత కుటుంబం కన్నీళ్లు
- న్యాయం కావాలి : బాధిత కుటుంబం ప్రజాజ్యోతి పత్రికతో కన్నీళ్లతో మాటలు
- బాధిత సమస్యలు విన్న స్థానికులు,గ్రామస్తులు సైతం కన్నీళ్లే



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** రానురాను మనుషుల్లో బంధాలు బంధుత్వాలు మానవత్వం కంటికి కానరావడం లేదనే చెప్పాలి.. ఈ ఘటన అలాంటిది. కటిక పేదరికాన్ని భూ తగాదాలు రోడ్డుపై పడేశాయి. ఉన్న ఇల్లు, కూడా బెట్టిన బంగారం డబ్బులు అన్ని చెయ్ జారిపోయాయి. వారి బాధ సమస్యలు వింటుంటే కంట్లో కన్నీళ్లు తప్పితే మరేమీ రావు. ఇలాంటి మనుషులు కూడా ఉన్నారా అని గండె తరుక్కు పోతుంది. మనిషి బతుకు ఈ ఈ జన్మలో ఒక ఆటపు బొమ్మ బతుకు ఆస్తుల కోసం నరుక్కుని సస్తూ న్నారు. భూముల కోసం అయిన వారిని అయిన వారే ఈవిధంగా ఇల్లు కూలాగొట్టి నిరాశ రాసులుగా మిగిల్చుతున్నారు. వారి బతుకు ఇప్పుడు వర్ణనాతీతం కాపాడే వారే లేరా అన్నట్లుగా వారియొక్క జీవిత అన్యాయపు కన్నీటి గోషా అంతాఇంతా కాదు ఎంతచెప్పిన తక్కువే ఎంత రాసిన ఇంతేనా అన్నది బాధలో ఉన్నోళ్లని న్యాయం చేయని వారికి న్యాయం అవుతుందో లేదోదని నమ్మకం కోల్పోతున్నారు. అందరూ కాదు కొందరు కొందరి వల్ల అందరూ అన్న విధంగా వారికి న్యాయం చేసే నాథులు కరువయ్యారు. ఎం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని అర్లి గ్రామంలో భూ తగాదాలు మండలంలో తీవ్రస్థాయిలో డబ్బు పలుబడి అహంకారంతో పెట్రేగి పోతున్నారు. అడ్డుఅదుపు లేకుండా ఇష్టానుసారంగా ఒకరి పై ఒకరు మాటలు అనుకోవడమే కాకుండా కొట్టుకోవడం సైతం చేసి ఆపై ఉంటున్న ఇండ్లని,తినే ఆహార వస్తువులను,పూజించే దేవతల మూర్తులను కనికరించకుండా ద్వంసం చేసిన సంఘటన పలువురిని కలచివేస్తుంది. న్యాయం చేయాలని ఆ కుటుంబం బాధిత మహిళ కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యం స్థానికుల హృదయాలను కలచి వేశాయి. సంఘటన జరిగిన ఇన్ని రోజులవుతున్నా తమకు తగిన న్యాయం కావడం లేదని కన్నీటితో తమ బాధను వెళ్లగక్కారు. ప్రజాజ్యోతి పత్రికతో గుండెల్లోని బాధను అన్యాయాన్ని బయట పెట్టారు. వాంకిడి మండలంలోని ఆర్లి గ్రామనికి చెందిన పద్మ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.. తను నివాసం ఉంటున్న ఇల్లుకి అన్ని తగిన పత్రాలు ఉన్నాయని తెలిపింది. ఇల్లుని, ఈనెల ఏడున గ్రామానికి చెందిన వ్యక్తులు కక్షసాధింపుగా భూ తగాదాలతో రౌడీ దుండగులు ద్వంసం చేశారని వాపోయారు. అలాగే పెట్టెలో ఉన్న మూడు తులాల బంగారం, ఐదు లక్షల నగదును దోచుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు న్యాయం లేదని ఆరోపించారు. ప్రస్తుతం ఉండటానికి ఇల్లు లేక గ్రామంలోని దేవుని మందిరంలో తలదాచుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వాంకిడి పోలీసులకు ఫిర్యాదు ఈవిధంగా చేశానన్నారు. నాకు వరుసకు మరిది అయిన వాడై సురేందర్ అనునతనికి మాకు గత ఐదు సంవత్సరాల క్రితం నుంచి భూతగాదాలు ఉన్నాయన్నారు. గ్రామ పెద్ద మనుషులు చెప్పినట్లుగా ఆరు నెలల క్రితంసర్వే నెంబర్ 104లో గల భూమిలో కర్రలతో ఇంటిని నిర్మించుకుని జీవిస్తున్నామన్నారు. ఇట్టి భూమి అదే పోచయ్య పేరు మీద ఉందని ఇట్టి భూమికి సంబంధించి మాకు భూమి ఇచ్చినట్లుగా ఎటువంటి ఆధారాలు పేపర్లు లేవని అన్ని హక్కు పత్రాలతో ఇంటిని కట్టుకుని బతికమన్నారు. ఈ భూమికి సంబంధించిన మాకు మరియు వాడై సురేందర్ మధ్య కోర్టులో కేసు నడుస్తుందన్నారు. ఈనెల తేదీ ఏడున నేను మరియు నా కుటుంబం సభ్యులు చేను పనుల నిమిత్తం మార్కగూడా శివారుకు వెళ్లి చేను పనుల్లో నిమగ్నమై ఉండగా నా కొడుకు ఆకాష్‌కి ఫోన్ చేసి వాడై సురేందర్ అతని భార్య మరికొందరు గొడ్డళ్లు, కర్రలతో వచ్చి అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి ఇల్లుని కూలగొట్టారని, ఇంట్లో ఉన్న అత్యవసర నిత్యావసర వస్తువులను చిందరవందరగా చేశారు. ఇంటి చుట్టుపక్కల వారు కూడా చెప్పగా ఇంటిని వచ్చి చూసే సరికి ఇల్లు ద్వంసం అయి ఉంది. ఇట్టి విషయంపై స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేశామన్నారు. న్యాయం లేదని ఆరోపించారు. కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఈ విధంగా నేను నా కుటుంబ సభ్యులు ఈనెల ఏడు తేదీన చెనులో పనికి వెళ్ళాం అని మా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి సురేందర్ మరికొందరు,రౌడీలతో కలసి మా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో ఉన్న అన్ని చెల్లాచెదురుగా ద్వంసం చేశారు. పెట్టెలో ఉన్న మూడు తులాల బంగారం, ఐదు లక్షల నగదు రూపాయలు తీసుకుని దుండగులు దోచుకెళ్లారు. సామగ్రిని పూజ గదిలోని దేవత మూర్తులను సైతం వదలకుండా ద్వంసం చేశారు. గ్యాసు సిలిండర్ ను ఎత్తుకెళ్లారు. ఈ దౌర్జన్యం చూసిన గ్రామస్తులు నా కుమారుడికి తెల్పగా పరుగున ఇంటికి వచ్చి చూస్తే మా ఇల్లు మొత్తం సర్వనాశనం కుప్పకూలి ద్వంసం అయి ఉండి ఏడుచు కుంటూ గ్రామ పెద్దలు మరియు గ్రామ తాజమాజి సర్పంచ్ తో కలసి వాంకిడి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశగా నామమాత్రంగా కేసు పెట్టి చూసి చూడనట్టుగా పోలీసులు ఉన్నారని ఆరోపిస్తూ కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. మాకు ఇప్పుడు ఉండటానికి ఇల్లు లేదు సరుకులు ద్వంసం చేయడంతో తినడానికి కనీసం తిండి లేదు ఉండేందుకు ఇల్లు లెక గ్రామంలోని ఆంజనేయ స్వామి మందిరంలో తలదాచుకుంటున్నామని ఆవేదన ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. మల్లి వారు, రౌడీలు ఎప్పుడు దాడి చేస్తారో అంటూ బిక్కుబిక్కుమంటూ బతుకు తున్నామని తెలిపారు. సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. న్యాయం చేయాలని కోరారు. ఆ మనిషిని.. నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు.. మీరు ఎన్ని సంవత్సరాల నుంచి ఇక్కడున్నా సరే.. ఇక్కడి నుంచి వెళ్లాల్సిందే' అంటూ ఆయన బెదిరిస్తున్నారని వాపోయారు. కక్ష దారులు బెదిరించినట్టు బాధితులు తెలిపారు. బాధితురాలు వాడై పద్మ కథనం ప్రకారం.. గత ఐదు ఏండ్లుగా భూ తగాదాలు ఉన్నట్లు తెలిపింది. ఇదే అదునుగా చూసుకుని వారు ఎవరు లేని సమయంలో వారు నివాస ఇల్లుని, డబ్బులను ఎత్తుకెళ్లారని అన్నారు. ఐదు ఏండ్లుగా ఇదే తగాదా అన్నారు. ఇప్పుడు రోడ్డున ఉన్న బంగారం, డబ్బులు ఇల్లుని అన్ని ద్వంసం చేశారని కన్నీళ్లే వారికి మిగిలాయని హృదయాలను కలచివేస్తున్న దృశ్యాలను అక్కడి పరిస్థితులు బట్టి బరువెక్కుతున్నాయి. ఇంటి పన్ను కడుతున్నామన్నారు. కొంతమంది రౌడీలు,కక్షసాధింపు దారులు ఇష్టమొచ్చినట్టు ఈవిధంగా తమ బతుకుని రోడ్డుపై పడేసారని ఆధారం లేదని న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇంటిని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని కోరారు. అధికారులు న్యాయం చేస్తామని హా మీ ఇచ్చిన ఇంతవరకు ఇంకా లేదన్నారు. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఇదివరకు కొందరు మీడియా అంటూ పోయి ఏమి చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కక్ష దారుల అనుచరులు వీరంగం సృష్టించడంతో వారు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇల్లు లేదు సరుకులు లేవు వారికి ఇప్పుడు ఉండేందుకు దేవుడే దిక్కు అయ్యారు. ఆ మందిరమే వారికి ఇల్లు అయింది. ఇది చూసిన అక్కడి పటేల్ కొందరు గ్రామస్తులు సైతం న్యాయం చేయండి అంటూ మీడియా వ్యక్తులపై పడి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఏదైనా గొడవ ఉంటే న్యాయ పరంగా వెళ్లాలని ఇలా ఉంటున్న ఇల్లుని,డబ్బులు ఎత్తుకెళ్లడం ఏమి లేకుండా చేయడం ధ్వంసం చేయడమేమిటని చర్చించుకుంటున్నారు. ప్రజాజ్యోతి కథనంతో ఆగినా.. మళ్లీ నేడు వెలుగులోకి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఏం చేయాలో తెలియక బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. బాధిత ఇల్లుని, తినే సామగ్రిని పాడు చేయడం డబ్బులు, బంగారం దోచు కెళ్లడం కూలగొట్టి కబ్జాకు యత్నిస్తుం డటంపై విమర్శలొస్తున్నాయి. తినడానికి సరుకులు కొనేందుకు డబ్బులు లేకుండా తీసుకెళ్లారని ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలని బాధితులు నాయకులను వేడుకుంటున్నారు. నిజానిజాలు మీడియా పాత్రికేయులు బయట పెట్టి నిజానిజాలు మీడియా నిజాలు చూపిండంలో బతికే ఉందని నిరూపించాలని వారు. తమని వదిలేసిన వారిని గుర్తు చేస్తూ... మొరపెట్టుకున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరో సంచికలో మరిన్ని బాధిత కన్నీటి కష్టాలు మీ ప్రజాజ్యోతిలో!.

## సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను మరింత అభివృద్ధి చేద్దాము

- జిల్లా మహిళా, పిల్లల, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్





**మంచిర్యాల, 23, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ, సహకారంతో మరింత అభివృద్ధి చేద్దామని జిల్లా మహిళా, పిల్లల, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము ప్రతి జిల్లాలో వయోవృద్దుల రోజు వారి సంరక్షణ కోసం నిర్మించి, అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకున్న సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రం లోని కాలేజి రోడ్డు లోగల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను సంక్షేమ శాఖ అధికారి రావూస్ ఖాన్ సందర్శించారు. ఈ డే కేర్ సెంటర్ లో ఉన్న సదుపాయాలను, లేని సదుపాయాలను, కావలసిన సౌకర్యాల కోసం క్షున్నంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్య వర్గం ఆయనకు స్వగతం పలికి, అక్కడి పరిస్తితులను, కావలసిన సౌకర్యాలు, సదుపాయాలను అయన దృష్టికి తీసుకు వచ్చారు. సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్‌ను గత 8 సంవత్సరాల క్రితం నుంచి నిర్వహించుకోవడం జరుగుతుందని, ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం డే కేర్ సెంటర్ లో దాదాపు అన్ని వసతులు ఉన్నాయి కానీ మరికొన్ని వసతులను ఏర్పాటు చేయాలని తమ విన్నపమని అన్నారు . బిల్డింగ్ లోపలి భాగం లోని ఫ్లోరింగ్ టైల్స్, పక్కటైల్స్ రిపేరు చేయాలని, కిటికీలు, తలుపులు మార్చాలని, అటాచ్డ్ బాత్రూం స్థానంలో వంటగదిని నిర్మించాలని, బిల్డింగ్ వెనుక ఉన్న గోతులను మట్టి పోసి లెవెలింగ్ చేయాలని. షెడ్ నిర్మించి అందులో మినీ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు . అదే విధంగా ప్రస్తుతం ఉన్న జిమ్ పరికరాలను రిపేరు చేయాలని, ఆఫీస్ చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని, మున్సిపాల్టీ కి సంబంధించిన నాలాలు నిర్మించాలన్నారు .దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం కాబట్టి రూఫ్ టాప్ ఫ్లోరింగ్ చేయాలని, పాత ఓవర్ హెడ్ ట్యాంక్ ను తీసివేసి కొత్తగా సింటెక్స్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలని కోరారు . పంపులకు సంబంధించిన పైపులైన్ లను కూడా మార్చాలని, అదేవిధంగా కరెంట్ కు సంబంధించిన వైరింగ్, లైటింగ్, స్విచ్ బోర్డులను మార్చాలని, వాష్ రూమ్ లను రిపేరు, సెప్టిక్ ట్యాంకు నుంచి బయటకు వెల్లే పైపులైన్ కొత్తది వేయాలని కోరారు . ఆఫీస్ మేన్ గేట్ నుంచి వరండా వరకు షెడ్ ను నిర్మించి ఫ్లోరింగ్ టైల్స్ వేయాలని, ఆఫీస్ ఆవరణలో ఉన్న దానికి అదనంగా పచ్చదనంతో పూలచెట్లు మూలికలకు సంబంధించిన చెట్లు పెట్టాలని, తదితర అంశాలను సంక్షేమ శాఖ అధికారికి వివరించగా ఇక్కడ అన్ని రకాల సదుపాయాలకు, కావాల్సిన వస్తువులు ఇతర వాటి ఏర్పాట్ల గురించి కలెక్టర్ గారి దృష్టికి తెసుకు వెళ్లి తనవంతు సహకారం అందించనున్నట్లు సంక్షేమ శాఖ అధికారి హామే ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ కార్య వర్గం ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.మహేందర్ రాజు, గౌరవ సలహాదారు రాళ్లబండి రాజన్న, పోచయ్య. రాజిరెడ్డి, హనుమంత రావు, కే.ఎం.ఎస్ రెడ్డి, పాపారావు, దేవిదాసు రాజి రెడ్డి, ప్రభాకర్, సింగ రాజయ్య, మల్లేశం, నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన బోథ్ పోలీసులు

- సోనాల వైపు వెళ్లే ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లాలి
- బోథ్, సిఐ ఏ వెంకటేశ్వరరావు

**బోథ్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలంలోని సాకేర గ్రామ సమీపంలో మంగళవారం సిఐ ఏ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సాకేర గ్రామస్తులు, సోనాల మండల కేంద్రానికి చెందిన రాం రెడ్డి ల సహకారంతో పోలీసులు గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇటీవల సాకేర సమీపంలో బస్సు ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. కావున వీలైనంత మట్టుకు ప్రయాణికులు పొచ్చెర ఎక్స్ రోడ్డు నుండి సోనాల వైపు వెళ్లే మార్గంలో ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాకేర గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి మత్తులో యువత



**బెల్లంపల్లి సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** నేటి యువతలో గంజాయి వ్యసనం పెరుగుతుంది ఇది ఒక ఆందోళనకర పరిస్థితిగా మారింది. చిన్న వయసులోనే వ్యసనాలకు లోనవుతున్న యువత, గంజాయి వంటి మత్తు పదార్థాల వలలో చిక్కుకుని తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. స్నేహితుల ఒత్తిడి, ఆకర్షణలు, మానసిక ఒత్తిడి, నిరుద్యోగం, వినోదం పేరిట గంజాయి వాడకం విస్తరిస్తోంది. మొదట వినోదం కోసం మొదలైన ఈ అలవాటు, తర్వాతి దశల్లో బలమైన వ్యసనంగా మారి చదువులు, ఉద్యోగం, కుటుంబ బంధాలను దెబ్బతీస్తోంది. అనేక ప్రాంతాల్లో పోలీసులు గంజాయి పట్ల కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రహస్యంగా సరఫరా చేసే నెట్‌వర్క్ కారణంగా ఇది సులభంగా లభిస్తోంది. మానసిక వైద్యులు చెబుతున్న దాని ప్రకారం గంజాయి వాడకం వలన జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఉత్సాహం కోల్పోవడం, ఆత్మవిశ్వాసం దెబ్బతినడం, కొన్నిసార్లు తీవ్రమైన మానసిక సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. అంతేకాకుండా గంజాయి వ్యసనం నేరాలకు, దారితప్పిన ప్రవర్తనకు దారితీస్తోంది. ప్రభుత్వం, పోలీసు శాఖలు, విద్యాసంస్థలు కలసి కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లల ప్రవర్తనపై జాగ్రత్తగా దృష్టి పెట్టి, చిన్నప్పటి నుంచే మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై వారికి అవగాహన కల్పించాలి. భారత భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. గంజాయి మత్తులో పడిపోయే బదులు క్రీడలు, విద్య, సృజనాత్మక రంగాల్లో రాణించేలా వారిని ప్రోత్సహించడం సమాజం బాధ్యత. మత్తులో కూరుకుపోయే జీవితాల స్థానంలో, వెలుగులు నిండిన భవిష్యత్తు ఉండాలని అందరూ కృషి చేయాలి.

## సాలరీ అకౌంటును ప్రమాద భీమా సౌకర్యము కలిగిన ఏదైనా బ్యాంకుకు మార్చుకోవాలి

- శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్



**మంచిర్యాల ,23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు సుమారు 160 మంది వారి శాలరీ ఎకౌంటు లను ప్రమాద బీమా సౌకర్యము కలిగిన బ్యాంకులలో కాకుండా ఇతర బ్యాంకులలో వారి శాలరీ ఖాతాను కొనసాగిస్తున్నారని, దీనివలన ఉద్యోగులకు ఎప్పుడైనా ప్రమాదం జరిగినప్పుడు కలిగే ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని శ్రీరాంపూర్ ఏరియా, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు .కావున ఎవరైతే శాలరీ ఎకౌంటు ఇతర బ్యాంకులలో కొనసాగిస్తున్నారో వారు వెంటనే వారి శాలరీ ఖాతాను సింగరేణి యాజమాన్యమ తెలిపిన బ్యాంకులలో ఏదైనా ఒక బ్యాంకులో తీసుకోవాలన్నారు . స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ అఫ్ బరోడ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ లలో శాలరీ అకౌంటును తెలిపిన ఏ బ్యాంకును కూడ మార్చుకోనట్లయితే ప్రమాదవశాత్తు ఏదైన జరిగితే, వారి కుటుంబానికి బ్యాంకు నుంచి ఎటువంటి ప్రమాద భీమా సొమ్ము చెల్లించబడదన్నారు. కావున సాలరీ అకౌంటును ప్రమాద భీమా సౌకర్యము కలిగిన ఏదైనా బ్యాంకుకు మార్చుకోవాలని సూచించారు.

## శ్రీరాంపూర్‌కు చేరుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

- ఘనస్వాగతం పలికిన తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ యూనియన్ శ్రేణులు



**మంచిర్యాల, 23, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు సోమవారం చేరుకున్నారు. హెచ్ఎంఎస్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి నివాసంలో సింగరేణి కార్మికులు, స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చారు. సాయంత్రం శ్రీరాంపూర్ స్టేడియంలో స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మను ఆడారు. శ్రీరాంపూర్‌లో బతుకమ్మ సంబరాలకు వెళ్తూ గోదావరిఖనిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కల్వకుంట కవితకు హెచ్ఎంఎస్ సింగరేణి జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కవిత వెంట ఎస్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఏరియా కోశాధికారి దుర్గం శ్రీనివాస్, సింగరేణి తెలంగాణ జాగృతి అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరికో జమ్మిచెట్టు-గుడి గుడికో జమ్మి చెట్టు



**జన్నారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** మాజీ రాజ్యసభ సభ్యుడు జోగిని పెల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఊరికో జమ్మి చెట్టు- గుడి గుడికి జమ్మి చెట్టు కార్యక్రమాన్ని మంగళవారం రోజున హరితసేన సభ్యుడు నరేష్ గౌడ్ జన్నారం మండల కేంద్రంలోని రామాలయం లో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మండల నాయకులతో కలిసి రామాలయం గుడి ఆవరణలో జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాజీ ఎంపీ సంతోష్ కుమార్ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఊరికో జమ్మి చెట్టు- గుడి గుడికి జమ్మి చెట్టు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. అందుకు సహకరిస్తున్న రాఘవేందర్ యాదవ్, ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పూర్ణ చందర్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశెట్టి లక్ష్మణ్, చేటుపెల్లి సత్యం, బాల శ్రీనివాస్ గౌడ్, మున్వర్ అలీ ఖాన్, పురుషోత్తం, భాస్కర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లేని నరసింహ మృతిదేహానికి పూలమాలు నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్



కొల్లాపూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి. కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లేని నరసింహ పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ మేకల నాగరాజు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ %వీరా% నిరంజన్ రావు మాజీ సర్పంచ్ పాశం నాగరాజు పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని నివాళులు అర్పించారు.ం

## ఇటుకల ధరలను తగ్గించండి..!

- అధికారులతో మొరపెట్టుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులు
- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ లబ్దిదారులు ఇండ్లు నిర్మాణం చెప్పాలంటే ఇటుకల అధిక ధరలతో ఇబ్బంది పడుతున్నారని ఇటుకల ధరలు తగ్గించాలని బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు బి మహేందర్ నాయుడు అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోనీ ఎమ్మార్వో కార్యాలయంలో మంగళవారం బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు బి మహేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మార్వో జె కె మోహన్ ను కలిసి ఇటుక అధిక ధరలను నియంత్రించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ నాయుడు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్లను నిర్మించుకునేందుకు ఇటుక అవసరముందని అన్నారు. ఇటుక ధరలు గత వారం వరకు 13 వేల రూపాయలు ఉంటే ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లను ఆసరా చేసుకుని ఏకంగా 16 వేల నుండి 18 వేల వరకు రేట్లు పెంచడం విడ్డూరంగా ఉందని ఆవేదన చెందారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తే ఇటుక బట్టి యజమానులు వారిపై భారం మోపడం సరైనది కాదని అన్నారు. అధికారులు వారిపై చర్యలు తీసుకుని నిరుపేదలైన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో ఇటుక బట్టి యజమానులతో మాట్లాడి న్యాయం చేకూరుస్తామని భరోసా కల్పించారని అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు బి మహేందర్ నాయుడు, ప్రభాకర్, ఉప్పరి దేవేందర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో గాయత్రీ దేవి రూపంలో అమ్మవారు



మల్దకల్ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి డివిజన్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయంలో మొదలైనటువంటి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించారు.



పద్మశాలి కులబాంధవుల ఆధ్వర్యంలో అభిషేకం, విశేష పూజలు నిర్వహించి అమ్మవారికి పులిహోరా నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం మహిళా మణులచే సామూహిక కుంకుమార్చన,భక్తి గీతాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపామని భక్త మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు దామ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులబాంధవులు,పిల్లలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మహేష్‌కు మెరుగైన వైద్యం అందించండి

మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి దేవరకద్ర మండల పరిధిలోని డోకూరు గ్రామానికి చెందిన మహేష్ ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాదులోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.



విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మంగళవారం హాస్పటల్‌కి వెళ్లి బాధితున్ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆయన కోరారు.

## స్థానిక రిజర్వేషన్లు ఖరారు! సిద్ధమవుతున్న స్థానిక ఎన్నికలు



కొల్లాపూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి. బీసీలకు 42%, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు! జీవో విడుదల చేయనున్న ప్రభుత్వం తర్వాత జిల్లాలవారీగా జాబితా ప్రకటన హైదరాబాద్, సెప్టెంబర్ 23 రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది. బీసీలకు 42% రిజర్వేషన్లను కేటాయిస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెకల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని సూచించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ జిల్లాలకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్లు 31 జడ్పీ, 565 జడ్పీటీసీ, 5,763 ఎంపీటీసీ, 12,760 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీచేసిన వెంటనే కలెక్టర్లు జిల్లా స్థాయిలో రిజర్వేషన్లను వెల్లడించనున్నట్లు సమాచారం. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి అక్టోబర్‌లో ఎన్నికలు ముగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని 12,760 పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565 జడ్పీటీసీ స్థానాలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత 565 మండల పరిషత్, 31 జిల్లా పరిషత్ చైర్మన్ల ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయి. ఆదివారం కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం సాయంత్రంలోగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

## బాలికల సంరక్షణ, విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- బాల్య వివాహాలు జరుగకుండా పకడ్బందీగా నియంత్రణ చర్యలు
- పిల్లలు, మహిళలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి): పోషణ మాసం, బేటి బచావో - బేటి పడావో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమం అదే విధంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను కలెక్టర్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పిల్లలు, మహిళలకు పౌష్టికాహారం, లోపం వల్ల జరిగే అనర్థాలపై కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు ప్రతి అమ్మాయి చదువులోనే కొనసాగే విధంగా చూడాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహించే పరిస్థితులు ఉంటే ముందే అరికట్టే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, డి.సి.పి. ఒ రాంబాబు, సి.డి.పి. ఒ లు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- రెండవ రోజు అమ్మవారు గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనం




దేవరకద్ర సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలను రంగురంగులతో పూలతో అలంకరణ చేశారు. స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు వాసవి మాతకు భక్తితో పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరించారు. భక్తులకు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక శివాలయం ప్రాంగణంలో అమ్మవారికి అర్చకులు పూజలు చేశారు. తదుపరి అటు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అక్కడ కూడా అమ్మవారు గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా అర్చకులు అమ్మవారికి పూజలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించారు. అక్కడ కూడా అమ్మవారు గాయత్రి అవతారంలో దర్శనమిచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కనకదుర్గ దివ్య క్షేత్రం నందు అమ్మవారికి అర్చక పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారు గాయత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొత్తం మీద మొదటి రోజు



అమ్మవారు భక్తులకు గాయత్రి అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. భక్తులు కూడా అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి పల్లి గ్రామంలో ప్రతాప్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.

## వనపర్తి అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ..!

- విద్యాసంస్థల బలోపేతానికి, వనపర్తి రాజాగారి బంగ్లా (పాలిటెక్నిక్) అభివృద్ధికి అంగీకరించిన ముఖ్యమంత్రి
- త్వరలోనే తీరనున్న అద్దె భవనాల ఇబ్బందులు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): గతంలో కని విని ఎరుగని రీతిలో వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చెప్పడానికి ఇదొక నిదర్శనమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసి నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వనపర్తి లోని విద్యాసంస్థలన్నింటిని సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, పాలిటెక్నిక్ కళాశాల వెనక గల వసతి గృహాల అభివృద్ధి, పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణం, వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపులే బాలుర గురుకుల పాఠశాల సొంత భవనం, తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణం, మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే జి ఓ లు జారీ కానున్నట్లు ఆయన తెలిపారు.

## మక్తల్ కిరాణ, జనరల్ మర్చంట్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- వినియోగదారులకు నాణ్యమైన సరుకులు అందిద్దాం: అధ్యక్షుడు వి రవికుమార్




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించేందుకు ప్రతి ఒక్క అసోసియేషన్ వ్యాపారవేత్తలు కృషి చేయాలని అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో మక్తల్ కిరాణ, జనరల్ %&% కాన్ఫెక్షనరీ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ కిరాణ, జనరల్ %&% కాన్ఫెక్షనరీ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా ఎస్ నూరుపాషా, కె రఘుప్రసన్న భట్, వి.వెంకటరెడ్డితో పాటు నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ ఉండేకోట్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెని రంజిత్, కోశాధికారిగా యం. పవన్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉండేకోట్ రవికుమార్ మాట్లాడుతూ మనను నమ్మి వచ్చే కస్టమర్ దేవుళ్లకు ప్రజలకు నాణ్యమైన సరుకులను అందించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, హోల్‌సేల్ వ్యాపారస్తులకు మధ్యవర్తులుగా కిరాణ, జనరల్ %&% కాన్ఫెక్షనరీ మర్చంట్స్ అసోసియేషన్ వర్తకులు ఉంటారని సాధ్యమైనంత వరకు ప్రజలకు నాణ్యమైన ఆహార వస్తువులను అందించాలని లాభాల కోసం కల్తీ వస్తువులను అమ్మి ప్రజల అనారోగ్యానికి కారణం కారాదని అందుకు ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా నిజాయితీతో కూడిన వ్యాపారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నూరుపాషా,రఘుప్రసన్న భట్, ప్రధాన కార్యదర్శి మన్నెని రంజిత్, కోశాధికారి ఎం.పవన్ కుమార్, దాదాపు 47 మంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితుడికి ప్లేట్ లెట్స్ దానం

- మానవత్వం చాటుకున్న రవికుమార్, శరత్ చంద్ర



నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని ప్రాణాలను రక్షించేందుకు అత్యవసర పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ దానం చేసి మానవత్వానికినిదర్శనం గా నిలిచారు శరత్ చంద్ర,రవికుమార్. రెడ్ క్రాస్ మరియు యువశక్తి సంస్థల పిలుపు మేరకు ముందుకొచ్చిన బాధితుడికి అత్యవసర సమయంలో ప్లేట్‌లెట్స్ అందజేసి ప్రాణదాతలుగా మారారు.ఈ సందర్భంలో యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్,యువశక్తి అధ్యక్షుడు మహేందర్ రక్తదాత సేవాభావాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి మహత్తర కర్తవ్యానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి



నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలోని పెద్దాపూర్ రాము అనే రైతు పొలంలో విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి చెందగా ఎద్దును కాపాడ బోయిన రైతు కూడా తీవ్రంగా గాయపడ్డ ఘటన చోటు చేసుకుంది.వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

- 10 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల



నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి దిగువ కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి భారీ వరద కొనసాగింది.ఇన్ ఫ్లో 3,34,655 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 3,76,227 క్యూసెక్కులుగా ఉంది.జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా ఉందని జల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## గాయత్రి దేవి అవతారంలో దుర్గమాత శరన్నవరాత్రులు

కొల్లాపూర సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి కొల్లాపూర్ పట్టణంలో మహబూబ్ ఫంక్షన్ హాలు పక్కల శమీ వృక్షం మండపం ఆవరణలో గాయత్రీ దేవి అవతారంలో కొల్లాపూర్ ప్రజలకు భక్తులకు



దర్శనమిస్తున్న దుర్గామాత. శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం రెండవ రోజు అమ్మ వారికి ప్రత్యేక అలంకరణతో పూజలను వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి భక్తులకు వేద ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెంట్లవెల్లి మండల నూతన కమిటీ



కొల్లాపూర్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి. కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండల కేంద్రంలో.గ్రామపంచాయతీఆవరణలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం హాజరయ్యారు,



ఆయన గ్రామపంచాయతీ కార్మికుల కమిటీలను ఎన్నిక చేశారు.పెంట్లవెల్లి మండల నూతన కమిటీ అధ్యక్షులుగా సులిగిరి బాలరాజు. ఉపాధ్యక్షులుగా శాంతమ్మ టి పరమేష్ పద్మ,ప్రధాన కార్యదర్శిగా చిట్టెమ్మ సహాయ కార్యదర్శులుగా బత్తిని లక్ష్మీ కాసం ఎస్ కృష్ణయ్య కోశాధికారిగా కవిత. కమిటీ సభ్యులుగా నాగమ్మ నాగులు దేవమ్మ శివమ్మ చందు ఈశ్వరయ్య కృష్ణయ్య చంద్రయ్యలను ఎన్నుకున్నారు.

## ప్రతి ఒక్కరైతుకు యూరియా అందిస్తాం రైతులు ఆందోళన చెందొద్దు

**– జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్**



**శాయంపేట సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** ప్రతి రైతుకు యూరియా అందిస్తామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ అన్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా పంపిణీని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ యూరియాతోపాటు నానో యూరియా ను వాడడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అన్ని మండలాల్లో రైతులకు సరిపడే యూరియా ఇప్పటికే అందించామని కానీ శాయంపేట మండలానికి వర్షాకాలం పంటకు కావలసినంత యూరియా అందించినప్పటికీ ఇంకా కొరత ఏర్పడుతుందన్నారు. ఎందుకంటే రైతులకు యూరియా దొరకదానే భయంతో కొంతమంది రైతులకు సరిపోయినప్పటికీ మళ్లీ తీసుకొని యూరియా బస్తాలను నిలువ చేసుకుంటున్నారని అన్నారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఇంకా అవసరం మేరకు యూరియా పంపిణీ చేయబడుతుందని సూచించారు. అనంతరం రైతు వేదికలో వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నమోదు రైతు రిజిస్ట్రేషన్ మరియు యూరియా కోపన్లు జారీ చేయడాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి, టెక్నికల్ ఏవో కమలాకర్, పరకాల ఏవో శ్రీనివాస్, ఏ ఇ ఓ అర్చన పాల్గొన్నారు.

## చిన్నారి నీ ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ శీనన్న



**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అయిత జంపి సమీప బంధువు నవదీప్ కుమార్ రెడ్డి 21వ రోజు పుట్టిన దినం హైదరాబాదులో నిర్వహించగా ఈ వేడుకలలో పాల్గొని రాష్ట్ర మంత్రి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫంక్షన్కు వెళ్లి చిన్నారిని ఆశీర్వదించి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన రాజరాజేశ్వర స్వామి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. ఆర్థిక సహాయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు ఎస్టీ యునియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మిగతా కుటుంబ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మాజీ టిపిసిసి కార్యదర్శి జిల్లా సుధీర్ రెడ్డి**



**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** అమ్మలగన్న అమ్మ, ముగ్గురమ్మ లమ్మల, మూలపుట్టమ్మ చిరారులమ్మ ,చాలా పెద్దమ్మ ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు రాయపర్తి మండల ప్రజలందరిపై ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోనిసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని యువకుడు విగ్రహ దాత కొండపల్లి శశి కుమార్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గమ్మ దేవతను సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలంతా సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు అభయ ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆ భగవంతుని కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై సరిగ్గా చేయాలని ఆ దుర్గామాతను ప్రార్థించమని తెలిపారు. అనంతరం దుర్గమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి ప్రసాదాలను పంచారు. కార్యక్రమంలో కోతి కళ్యాణ్, సందీప్ ,సచిన్, వినాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రావణ వధకు రావాలని ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానము

**– కాట్రపల్లి యువ శక్తి యూతు సభ్యులు**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న దసరా పండుగ రావణ వద ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొనాలని కోరుతూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం హైదరాబాద్ లో తన ఎస్ ఆర్ ఆర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన కాట్రపల్లి గ్రామ యువశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా యువకుల కోరిక వరకు హాజరవుతానని తెలిపిన శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామం యువకులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థులకు వృత్యంతర శిక్షణ - వేణుగోపాల్ రెడ్డి



**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** పోటీ ప్రపంచంలో సాంప్రదాయ విద్యతో పాటు వృత్తివిద్య కూడా అవసరమని మంగళవారం స్టేషన్ ఘనపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఆదర్శ పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు వివిధ టి సేవా, మీ సేవ, బ్యూటీ పార్లర్ కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో పది రోజుల పాటు వృత్యంతర శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆన్లైన్ అప్లికేషన్ నింపడం, టికెట్ బుకింగ్, ఆన్లైన్ బ్యాంకింగ్ పద్ధతులు , బ్యూటీ పార్లర్ మెలకువల గురించి పిల్లలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ సాంబశివరావు, అధ్యాపకులు రామచంద్రారెడ్డి, మంజుల, మోక్ష బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు సంతోషి మరియు టి సేవా నిర్వాహకుడు కుమారస్వామి పాల్గొన్నారు.

# భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల రెండవ రోజు వైభవం





**అన్నపూర్ణేశ్వరిగా ప్రత్యేక అలంకరణ**

**హన్మకొండ 23 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** చారిత్రాత్మక శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం అనంతరం అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఉదయం బ్రహ్మచారిణి, సాయంత్రం దేవజా దుర్గా రూపాలలో ఆరాధించారు. ఉదయంమకర వాహనంపై గంగాభవానిగా, సాయంకాలం చంద్రప్రభ వాహనంపై రాజరాజేశ్వరిగానూ ఊరేగించారు. ఈ దర్శనంతో భక్తులకు శాంతి, స్థిరత్వం, ఆరోగ్య ప్రసాదం లభిస్తుందని పురాణోక్తి. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా తంగళ్ళపల్లి తిరుమలదేవి సంపత్ కుమార్ కుటుంబంతో పాటు, యాద సత్యదీప్–ప్రవలిక దంపతులు, బాలచంద్ర హోళ్ళ–రేణుఖ దంపతులు, చంద్రశేఖర శెట్టి–జ్యోతి దంపతులు, కొప్ప నాగరాజా శెట్టి–ప్రభావతీ దంపతులు, అన్నపశెట్టి–హేమ దంపతులు, సందీప్ శెట్టి–నమ్రతా దంపతులు వ్యవహరించారు. అలాగే సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో హరికథ, భక్తి గానం, కర్ణాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను అలరించాయి.అని రామల సునీత, కార్యనిర్వాహణా ధికారి & సహాయ కమిషనర్ తెలియచేశారు.

# కిట్స్‌లో కొత్త సాక్ కార్యవర్గం బాధ్యతల స్వీకారం





**హసన్ పర్తి, సెప్టెంబర్–23(ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్‌ఏసీ–సాక్) 2025–26 నూతన కార్యవర్గం ఎంపిక, బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఆడిటోరియంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి సాక్ కీలక వేదికగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అదనపు పాఠ్యాంశాలు, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయని సూచించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, యాజమాన్య సభ్యులు పి.నారాయణరెడ్డి, వొడితల సతీష్‌కుమార్ హాజరై కొత్తగా ఎన్నికైన విద్యార్థి బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ఎం. శ్రీలత మాట్లాడుతూ స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించే దిశగా ఇంటర్‌డిసిప్లినరీ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని సూచించారు. సాక్‌లో మ్యూజిక్, డ్యాన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, క్రీడలు, లిటరరీ, టెక్నికల్, డిసిప్లినరీ వంటి తొమ్మిది క్లబ్‌లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో 450 మందికి పైగా విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# శాస్త్ర, సాంకేతిక రంగాలలో యువత ముందుండాలి

**ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల ఎంఎల్టి లెక్చరర్ బి.జైపాల్**

**దామెర, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** శాస్త్ర, సాంకేతిక రంగాలలో యువత ముందుండాలని ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల ఎంఎల్టి లెక్చరర్ బి. జైపాల్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, హనుమకొండ యూనిట్ వన్, టూ ల ఆధ్వర్యంలో దామెర గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం మంగళవారం తో నాలుగో రోజుకు చేరింది. నాలుగవ రోజు శిబిరంలో భాగంగా వాలంటీర్లు ఉదయం శారీరక వ్యాయామం, యోగా అనంతరం శ్రమదాన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని శివాలయం, గోశాల మరియు చెరువు కట్ట పరిసరాలలో ఉన్న ముళ్లపొదలు, పిచ్చి మొక్కలను తొలగించి ఆలయ ప్రాంతంలో ఏర్పడిన గుంతలను మట్టితో నింపి చదును చేయడం జరిగింది. మధ్యాహ్నం నిర్వహించే వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులలో భాగంగా ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల ఎంఎల్టి లెక్చరర్ బి. జైపాల్ శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. అనుశక్తి కంటే యువశక్తి గొప్పదని శాస్త్ర, సాంకేతిక రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించే దిశగా యువత నైపుణ్యాభివృద్ధి చేసుకోవాలని ఈ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని తెలుపుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత ఉద్యోగాలలో చేరి ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సాయంత్రం వాలంటీర్లు బృంద చర్చలో పాల్గొని సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, లెక్చరర్లు పోషిని మహేందర్, గుర్రాల బిక్షం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# ముత్యాలమ్మ దేవత గుడి ప్రహరీ గోడ, సీసీ పనులను పరిశీలన



**మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**



**రాయపర్తి సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** ముత్యాలమ్మ తల్లి గుడి ప్రహరీ గోడ సిసి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ జెడ్పిటిసి రఘుకుమార్ గౌడ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి గుడికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ, సీసీ పనులను చేయిస్తున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండల కేంద్రంలోఇటీవల గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముత్యాలమ్మ తల్లి గుడికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రహరీ గోడ మరియు సీసీ పనులను చేయిస్తున్న ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ముత్యాలమ్మ గుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, ఉబ్బని సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## సదరం(యు.డి.ఐ.డి) క్యాంపుకు దివ్యాంగులు హాజరు కావాలి



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఈనెల 24వ తేదీ నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జనగామలో సదరం యుడిఐడి క్యాంపులు నిర్వహిస్తున్నందున సదరం యుడిఐడి క్యాంప్‌లో పాల్గొనే దివ్యాంగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత తెలిపారు. 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు లెప్రసీ, యాసిడ్ బాధితులు, వినికిడి లోపం, కంటి చూపు కోల్పోయిన వారు, తల సేమియా, నరాల బలహీనత తదితర రుగ్మతలతో బాధపడుతున్న దివ్యాంగులకు కొత్తవి 110 స్లాట్లు కాగా 87 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా 197 ఉన్నట్లు తెలియజేశారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్ నెంబర్ కి మెసేజ్ రావడం జరుగుతుందని మెసేజ్ వచ్చిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రి లోని యూడిఐడి సదరం క్యాంపు హాజరుకావాలని తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

## మోడల్ మార్కెట్ పనులు వేగవంతంగా చేపట్టాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో సుమారు 6 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత మోడల్ మార్కెట్ భవన నిర్మాణ పనులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రజలకు అతి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు ఉండకూడదు

**– పోషక మాసంలో భాగంగా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** చిన్న పిల్లలకు (6 సంవత్సరాలలోపు) ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకుడదని జిల్లా సంక్షేమ అధికారి జయంతి అన్నారు. పోషక మాసం సందర్భంగా ఆత్మకూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే (ఆరోగ్య పరీక్షలు) హెల్త్ క్యాంపుకి జిల్లా సంక్షేమ అధికారి జయంతి హజరై పిహెచ్సి పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేపించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ స్వాతి, హెల్త్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మిలు పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ స్వాతి, హెల్త్ సూపర్వైజర్ రాజ్య లక్ష్మి పోషణ అభియన్ కోఆర్డినేటర్ సుమలత, సూపర్వైజర్ ఉమాదేవి, అంగన్వాడీ టీచర్లు శ్రీవిద్య, కరుణ, పుష్పలీల, వాణి, పద్మ, దేవమ్మ, సులోచన పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**– తెలుగు యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య నాగపట్ల భక్తవత్సలరెడ్డి**



**హన్మకొండ 23 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సంస్కృతికి, ఆడపడుచుల గౌరవానికి ప్రతీక బతుకమ్మ అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య నాగపట్ల భక్తవత్సలరెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ మాట్లాడుతూ పీఠం ఎన్నో పరిశోధనలు చేసి సాంప్రదాయాల పరిరక్షణలో ముందున్నదని, బతుకమ్మ సంబరాల ద్వారా ఆ సంప్రదాయాలు యువతరానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులచే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు. విద్యార్థులు బతుకమ్మలు పేర్చి పాటలతో అలరించగా, వారికి బహుమతులు కూడా అందజేశారు.కార్యక్రమంలో పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, అబ్బు గోపాలరెడ్డి, డాక్టర్ చూరేపల్లి రవి, డాక్టర్ నోముల రాజు, డాక్టర్ సునీత, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, జూనియర్ అసిస్టెంట్ భూక్య కృష్ణమోహన్, సిబ్బంది విజయలక్ష్మి, సునంద, ఆంజనేయులు, ఆశోక్, సులోచన, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**శాయంపేట సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** శాయంపేట మండలానికి నూతనంగా వచ్చినటువంటి ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల కోసం నిత్యం నిరంతరం సమాజం కోసం అన్ని వర్గాల ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తుందన్నారు. భూ సమస్యలు పరిష్కారం చేయాలని ఎమ్మార్వో ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అరకిల్ల దేవయ్య మాదిగ, మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముఖేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు భాస్కర్ మాదిగ,మారపల్లి చిరంజీవి మాదిగ, మారపల్లి ప్రభాకర్ మాదిగ, మంద కుమార్ మాదిగ, కత్తి విజయ్ మాదిగ, సుజిత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు, సిఐ,



**శాయంపేట, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని సీఐ రంజిత్ రావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మండలంలో నిర్మించే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు ఇసుక తరలించే వాహనాలకు సరైన పత్రాలు కలిగివున్న వాహనాలకే ఇసుక కూపన్లు జారీ చేయాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. ఇసుకను ఎక్కువ రేట్లకు అమ్మకూడదని వాహన యజమానులకు తెలియజేశారు. ఇట్టి నియమాలను పాటించకపోతే వెహికల్స్ సీట్ చేయడం వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో ఫణి చంద్ర ఎస్సై పరమేశ్వర్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

### వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.





మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారు భక్తులకు గాయత్రీ దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు అదేవిధంగా మంగళవారం కావడంతో ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంచండి.. లేదంటే రాజీనామా చేయండి

### దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చండి ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ

**హాలియా,సెప్టెంబర్23(ప్రజా జ్యోతి) :** దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆరోపించారు. మంగళవారం హాలియా పట్టణంలోని లక్ష్మి నరసింహా స్వామి గార్డెన్స్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి



సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి వికలాంగులకు 6000 పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ పెంచుతామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకు పెంచిన పెన్షన్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెంచలేదని అన్నారు. ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా



అసమర్ధ పాత్రను పోషిస్తూ పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు.పెన్షన్ పెంచుతారా.. లేదంటే రాజీనామా చేస్తారా..? ముఖ్యమంత్రి ని ప్రశ్నించారు.సీఎం బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు ప్రతిపక్ష నేత కెసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు అందుకే పెన్షన్ దారుల పక్షాన నిలబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గుడిసెలు పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు.పెన్షన్లు పెంచేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.దసరా పండుగ తర్వాత గ్రామపంచాయతీ మండలాలు జిల్లా కలెక్టరేట్ల వద్ద రోజుకు ఒకరు చొప్పున వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టాలని కోరారు.దీంతో కూడా ప్రభుత్వం దిగిరాక పోతే పెన్షన్లు పెంచ నట్లయితే నవంబర్ నెలలో హైదరాబాద్ లో నిర్వహించే సభకు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈసమావేశానికి వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి అధ్యక్షత వహించగా అధ్యక్షుడు బాలకృష్ణ స్వాగతం ఉపన్యాసం చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ మాదిగ,రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం,పోలే యాదయ్య,గార్లపాటి ప్రసాద్ మాదిగ,గడుసు సైదిష్ మాదిగ,ఏర్పుల వెంకటయ్య మాదిగ,ముడుపు శ్రీనివాస్ మాదిగ, కళ్యాణ్ మాదిగ,రాజు,లక్ష్మి, ఇందిరా,కమలమ్మ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హమ్మయ్యా.. మా ఊరి చెరువులకు నీళ్లు వస్తున్నాయి

- **సంతోషంలో చెరువుల చుట్టే తిరుగుతున్న ప్రజలు**
- **మూడు నెలలుగా వర్షాలతో దేశమంతా అతలాకుతలం**
- **మూడేళ్లుగా చుక్క నీరు లేని మునుగోడు నియోజకవర్గ చెరువులు**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి) :** హమ్మయ్యా...మా ఊరి చెరువుల్లోకి కూడా వర్షపు నీరు చేరుతుంది అని మునుగోడు నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి వర్షపు నీరు చేరుతున్నది. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి నీరు చెరువుల్లోకి చేరుతున్నది. చెరువుల్లోకి నీరు చేరుతుండడంతో పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాచకొండ గుట్టల నుంచి వర్షపు నీరు జాలువారుతూ చెరువుల్లోకి చేరుతున్నది. నీరు రావడానికి అడ్డుగా ఉన్న చెత్తా చెదారాన్ని, రాళ్లు రప్పలను పక్కకు తప్పిస్తూ వర్షపు నీటికి ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. వర్షపు నీరు వాగులలో పారుతుంటే పెద్దలు చిన్నలు అని తేడా లేకుండా నీటిలో ఆడుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నీటిని



చూడడానికి వాగులు, చెరువుల చుట్టూ తిరుగుతున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కొత్తచెరువు, భూపని దాని చెరువు తో పాటు గిరిజన తండాలలో, రాచకొండ గుట్టలలో ఉన్న చిన్న చిన్న కుంటలు నీటితో నిండి అలుగు పోస్తున్నాయి. మండల కేంద్రం లోని జానకమ్మ చెరువు అలుగు పోయడానికి



సిద్ధమవుతున్నది. అతి పెద్ద చెరువు అయినా మేళ్లచెరువు లోకి కూడా నీరు చేరుతున్నది. అదేవిధంగా జనగామ గ్రామ పరిధిలోని మొల్కచెరువు చిల్లాపురం పెద్ద చెరువు లలోకి వర్షపు నీరు చేరుతున్నది. గత మూడేళ్లుగా సరైన వర్షాలు లేక మునుగోడు నియోజకవర్గంలోని పలు



గ్రామాలలో చెరువుల్లోకి చుక్క నీరు చేరలేదు. గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసి గ్రామాలు పట్టణాలు అతలాకుతలం అవుతున్నాయి. వాగులు వంకలు, చెరువులు నీటితో నిండి పొంగిపొర్లుతున్నాయి. ప్రజల జీవన స్థితిగతులు మారిపోతున్నాయి. కానీ మునుగోడు నియోజకవర్గం లోని చెరువుల్లోకి చుక్కనీరు లేక ప్రజలు అల్లాడిపోయారు. ఇక్కడి ప్రజలంతా దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు మా గ్రామాలలో ఎప్పుడు కురుస్తాయని ఎదురుచూస్తూ వచ్చారు. చివరకు గత వారం రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ గుట్టల నుంచి నీళ్లు జాలు పారుతున్నాయి. రాచకొండ గుట్టల్లో భారీ వర్షాలు కురిస్తేనే ఆ నీరు వాగులుగా మారి



చౌటుప్పల్ మండలంలోని తంగడపల్లి, నాగారం, పీపుల్ పహాడ్, అల్లాపురం, లక్కారం, చౌటుప్పల్ గ్రామాలలోని చెరువులు నిండుతాయి. అలాగే సంస్థాన్ నారాయణపురం మండలంలోని నారాయణపురం, జనగాం, వావిళ్ళపల్లి, చిల్లాపురం లచ్చమ్మ గూడెం, పుట్టపాక , సర్వేల్, గుడిమల్కాపురం, సేరి గూడెం, చిమిరియాల, కొత్తగూడెం తో పాటు గిరిజన తండాలలోని చెరువులలోకి నీరు వస్తుంది. గత మూడేళ్లుగా సరియైన వర్షాలు లేక ఈ చెరువులలోకి నీరు రాలేదు. ఎటువంటి సాగునీటి ప్రాజెక్టులు లేని ఈ ప్రాంతం ఎప్పుడూ వర్షాధారం పైనే ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తూ ఉంటారు. మూడేళ్లుగా సరియైన వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. వరి పైరు కేవలం 30 శాతాన్ని మాత్రమే పరిమితమైంది. మిగతా భూమి మెట్ట ప్రాంతంగా మారి పోయింది. కేవలం పత్తి, కంది పంటలపై ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారు.

**కోతకు గురైన రహదారులు**

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు గిరిజన తండాలకు వెళ్లే రహదారులు మట్టి కొట్టుకుపోయి కోతకు గురయ్యాయి. సంస్థాన్ నారాయణపురం మండలం నుంచి మేళ్లచెరువు తండా, జాలు మూల తండా, నేళ్లాం పహాడ్, ఐదు దోనల తండా, పీసీ తండా, ఇబ్రహీంపట్నం వెళ్లే రహదారులు వరద నీటికి మట్టి కొట్టుకుపోయి నడవలేని స్థితికి చేరాయి. రోడ్డు మధ్యలో నుంచి మట్టి పూర్తిగా వరదలో కొట్టుకపోవడంతో రాళ్లు తేలి కాలి నడక కూడా నరకప్రాయంగా మారిపోయింది. ఇక వాహనాల సంగతి చెప్పనవసరం లేదు. వెంటనే రహదారులను మరమ్మత్తులు చేయాలని, చెరువుల్లోకి నీరు వచ్చే ఫీడర్ చానల్లను, వాగులను మరమ్మత్తులు చేయాలని



కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, రైతులు మందుగుల బాలకృష్ణ, అందే యాదయ్య, జక్కిడి యాదిరెడ్డి, జక్కిడి రవీందర్ రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, బొమ్మగాని రమేష్, చిలివేరు కృష్ణ, ఎర్రోళ్ల రాములు, దుర్గం వెంకటయ్య తదితరులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# చెస్ క్రీడలో అభినవ్ పేరు చిరస్మరణీయం

- **ఆసియన్ ఛాంపియన్ షిప్ గా ఎదిగి కోదాడకు వన్నెతెచ్చిన క్రీడాకారుడు అభినవ్**
- **క్రీడా రంగానికి అభినవ్ లేని లోటు తీర్చలేనిది**
- **అభినవ్ ఆశయాలను సాధించాలి**
- **ఘనంగా చెస్ చిచ్చర పిడుగు అభినవ్ వర్ధంతి**

**కోదాడ టౌన్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** చెస్ క్రీడలో ఆసియన్ ఛాంపియన్ మేకల అభినవ్ పేరు చిరస్మరణీయమని టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం కోదాడలో చెస్ చిచ్చర పిడుగు ఆసియన్ ఛాంపియన్ మేకల అభినవ్ 24 వ వర్ధంతి సందర్భంగా కోదాడ బాలుర పాఠశాల ఎదురుగా ఉన్న అభినవ్ విగ్రహానికి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు,అరుణ పట్టణ



ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలోనే అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎదిగి ఎన్నో ఛాంపియన్ షిప్ లు సాధించి కోదాడ పట్టణానికి రాష్ట్రానికి భారతదేశానికి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన గొప్ప క్రీడాకారుడు అభినవ్ అన్నారు.గ్రాండ్ మాస్టర్ గా ఎదిగే దిశలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెంది క్రీడా రంగానికి తీరని లోటు మిగిల్చారన్నారు. నేటి యువ క్రీడాకారులు అభినవ్ ఆశయాలను సాధించాలన్నారు. అభినవ్ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు అరుణ దంపతులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పైడిమర్రి సత్తిబాబు, రావెళ్ల సీతారామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, విద్యాసాగర్ రావు, జగన్మోహన్ రావు, రాము, కీతా వెంకటేశ్వర్లు సుందర వెంకటేశ్వర్లు, సదే లక్ష్మీనారాయణ, గుండెల సూరి,వీరారెడ్డి,దొంగరి శ్రీనివాస్, కర్ల సుందర్ బాబు, పాయిలు జయరామయ్య, షేక్ బాగ్దాద్, కళ్యాణ్, షేక్ అలీ,



దేవరపల్లి నాగమల్లేశ్వరి, రామినేని శ్రీనివాసరావు, హెచ్ఆర్ రాజేష్, వీరబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, గంధం యాదగిరి, సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ పంది తిరపయ్య, చింతలపాటి శేఖర్,పత్తిపాక జనార్ధన్, రాజారావు, మేకల సుధాకర్,మేకల శేఖర్,వెంకటేశ్వర్లు, వెంకటరావు, దొంగరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలి

### -ప్రగతిశీల యువజన సంఘం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** తగ్గిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో



వస్తువుల ధరలు తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం గత వారం పన్నుల్లో కొన్ని మార్పులు తీసుకువచ్చిందని, అందులో మరోవైపు 18శాతం, 12శాతం ఉన్న వస్తువులను 5శాతానికి, 5శాతం ఉన్న వాటిని సున్నా శాతానికి పన్నును తగ్గించినట్టుగా కేంద్రం ప్రకటించిందని, ఇన్నాళ్లు దోపిడీకి గురైన ప్రజలకు ఈ కొత్త జీఎస్టీ రేట్ల వల్ల కొంత ఆర్థికంగా మేలు జరుగుతుందని భావిస్తే, వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు చేరనీయడం లేదని ఆయన ఆరోపించారు. పన్నులను తగ్గించడం ప్రజలకు ఉపయోగపడే విషయం అయినా, వ్యాపారులు అందుకు అనుగుణంగా ఇంకా ధరలు తగ్గించడం లేదనీ, ఇంకా పాత రేట్లకే వస్తువులను అమ్ముతున్నారని, కొంత మంది మా దగ్గర పాత స్టాక్ ఉంది, ఇది ఐపోయాక రేట్లు మారుస్తాం అంటున్నారని, కానీ జీఎస్టీ పెంచిన సందర్భంలో మాత్రం పాత స్టాక్ కే కొత్త రేట్లు పెట్టి దోచుకున్నారని, దసరా పండుగ కూడా వస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున కిరాణా వస్తువులు కొనే అవకాశం ఉందని, వ్యాపారులు రేట్లు తగ్గించకపోవడం వల్ల ప్రజలంతా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ ధరల తగ్గింపు వల్ల సాధారణ మరియు మధ్యతరగతి,పేద ప్రజలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, కాబట్టి అన్ని రకాల వ్యాపారులు నిబంధనలకు కట్టుబడి ధరలను తగ్గించాలని, దీనిపై సబందిత అధికారులు పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పివైఎల్ తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మంతపురి వాసికి తెలంగాణ బుక్ఆఫ్ రికార్డ్స్ గౌరవం

**ఆలేరు సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**



ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ తన సేవా కార్యక్రమాలతో తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. కానిస్టేబుల్‌గా పనిచేస్తూనే పేద కుటుంబాల విద్యార్థులకు ఉచిత సహాయం అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఆయన ఏర్పాటు చేసిన సైనిక గ్రూప్ (టీజీ, ఏపీ) వాట్సాప్ మాధ్యమం ద్వారా ఇప్పటివరకు ఎనిమిది వేలమందికి పైగా విద్యార్థులకు ప్రోత్సాహం, ఉచిత బుక్స్, షూస్, ట్రైనింగ్ వంటి సదుపాయాలు అందించారు. ఈ కృషితో 175 మంది యువతకు ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా మార్గదర్శనం చేశారు. ప్రసాద్ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయనకు సముచిత స్థానం కల్పించింది. ఈ గౌరవాన్ని యువజన, క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా బండారి ప్రసాద్ ముదిరాజ్ స్వీకరించారు. సామాజిక సేవలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బండారి ప్రసాద్ ముదిరాజ్‌కు గ్రామస్థులు, జిల్లా ప్రజలు అభినందనలు తెలిపారు.

## కబడ్డీ రాష్ట్రస్థాయి సబ్
# జూనియర్స్‌కు చౌటపల్లి విద్యార్థి ఎంపిక



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం చౌటుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన జాన్ పాల్ నాయక్ అనే విద్యార్థి యూ/16 సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి కల్లెడ నగేష్ తెలిపారు. 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు . రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జాన్ పాల్ నాయక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ ఆంధ్రయ్య తో పాటు కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగయ్య, గంగాధర్ మరియు ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ లు అభినందించారు. పోటీలలో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని సూచించారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం



**మోర్తాడ్ సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా పనిచేయాలని ఆర్మూర్ డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం స్వస్థ్ నారీ సశక్తి అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రమేష్ శిబిరాన్ని తనిఖీ చేశారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య నిపుణులు 14 మందికి రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేయించి విలువైన ఆరోగ్య సలహాలు అందించారు ఈ శిబిరానికి దంత వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ నీరో ఫిజీషియన్ డాక్టర్ చంద్రశేఖర్ జనరల్ సర్జన్ డాక్టర్ సునీత డాక్టర్ వివేక్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ముల్లంగిలో తొలి ఇందిరమ్మ లబ్దిదారి గృహప్రవేశం



**మాక్లూర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి )** మాక్లూర్ మండలం ముల్లంగి గ్రామంలో ఇందిరమ్మ పథకంలో తొలి లబ్ధిదారులుగా మేడే మౌనిక గృహప్రవేశానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి వినయ్ రెడ్డి పాల్గొని దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత పది సంవత్సరాలు బారాస ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్, ఫ్లాట్లు ఇస్తామని వాగ్దానం చేసి మోసం చేశారు. ప్రజలను మభ్యపెట్టి కాలం గడిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తుంది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, సొసైటీ చైర్మన్ బురోళ్ల అశోక్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు ,గంగాధర్ గౌడ్, దయాకర్ రావు, ఆరిఫ్ యూత్ అధ్యక్షులు వినోద్,పుప్పాల చిన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు
# సాధించిన సర్పంచ్ తాండా యువకుడు



**నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 23(ప్రజా జ్యోతి)** ఎంబీబీఎస్ సీటు సాధించిన సర్పంచ్ తండా యువకుడు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని కొండాపూర్ సర్పంచ్ తాండాకు చెందిన బాదావత్ రఘు కుమారుడు బాదావత్ జైపాల్ నాయక్ ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి గౌరవం తెచ్చాడు. ఈ విషయాన్ని ఆయన సోదరుడు, యూత్ కాంగ్రెస్ నాయకుడు జీవన్ నాయక్ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా జీవన్ నాయక్ మాట్లాడుతూ...జైపాల్ నాయక్ చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి కనబరిచాడు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా తన పట్టుదల, కృషితో ముందుకు సాగాడు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదివి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాడు. అనంతరం గౌట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొంది కష్టాన్ని నమ్ముకొని ఈ విజయాన్ని సాధించాడు. జైపాల్ విజయం కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించాడు అని తెలిపారు.అలాగే, గ్రామం నుంచే వైద్య విద్యను అభ్యసించేందుకు ముందుకు రావడం చాలా గొప్ప విషయం అని ఆయన అభిప్రాయపడ్డారు. జైపాల్ సాధించిన ఈ విజయంతో గ్రామ యువతకు ప్రేరణ లభిస్తుందని, కష్టపడే ప్రతి విద్యార్థి కూడా తన లక్ష్యాన్ని సాధించగలడని నమ్మకాన్ని కలిగిస్తుందని అన్నారు.గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్నేహితులు, స్థానిక ప్రజలు జైపాల్ నాయక్ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ అతనిని అభినందించారు. భవిష్యత్తులో ఒక మంచి వైద్యుడిగా ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# రైతులకు అందని నష్టపరిహారం: సిపిఎం



**భిక్కనూరు, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో గత నెలలో కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలమైన రైతన్నని ఆదుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నప్పటికీ,ఎటువంటి పంట నష్ట పరిహారం ఇప్పటివరకు అందలేదని రైతులు వాపోతున్నారు.ఈ విషయమై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ...సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డి లో పర్యటించి, ఒక ఎకరాకు ఎంత నష్టపరిహారాన్ని ఇస్తాము అని స్పష్టంగా చెప్పకుండానే,జిల్లాను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి ప్రజలను నమ్మించి, అంతా నేను చూసుకుంటా అని మాయ మాటలు చెప్పి వెళ్ళిపోయాడు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎకరాకి ఎంత నష్టపరిహారం చెల్లిస్తుందో చెప్పాలని కొత్త నరసింహులు డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్, నాయకులు లిబియా, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ షట్కర్‌ను కలిసిన మాజీ జెడ్పీటిసి



**రామారెడ్డి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి మంగళవారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో యూరియా కొరత రాకుండా కేంద్రంతో చర్చించి భవిష్యత్తులో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

# 65 లక్షలతో సీసీ, డ్రైనేజ్ పనులు ప్రారంభం





**ప్రజాజోతి బీర్కూర్ సెప్టెంబర్23.** మంగళవారం రోజున బీర్కూర్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో 65 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణానికి, వ్యవసాయ సలహాదారు, రాష్ట్ర శాసన సభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మరియు రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, నిర్మాణ పనులను భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మియాపురం శశికాంత్, బసవరాజ్ పటేల్ , యమ రాములు, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికి పెద్దపీట



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే తమ ధ్యేయమని పేర్కొన్నారు.అనంతరం లింగయత్ బలిజజిల్లా అధ్యక్షులు అంబిలి బసవరాజు పటేల్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, సొసైటీ చైర్మన్ ఇంగు రాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, సీనియర్ నాయకులు బస్వరాజ్ పటేల్, శశికాంత్, సందీప్, రఘు, కాంత్ రెడ్డి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీ రాజ్
## రోడ్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డుకు జరుగుతున్న మరమత్తు పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరగా మరమ్మత్తులు చేసి పునరుద్ధరించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రజా రవాణాకి ఇబ్బంది కలగకుండా సకాలములో రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ దుర్గాప్రసాడ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ స్వామి దాస్, ఏఈఈ సంజయ్ తదితరులు ఉన్నారు.

# స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్
## కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: యమీమా





**భిక్కనూరు, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 'స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్'కార్యక్రమాన్ని వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో ఖాచాపూర్ ఇస్సన్నపల్లి, రామేశ్వర్ పల్లి, మల్లు పల్లి గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి యామి మా మాట్లాడుతూ..మహిళలకు ఉన్న అనేక అనారోగ్య సమస్యల నుండి బయటపడడానికి ఈ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, కావున ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అమిత ,ఎం ఎల్ హెచ్ పి పూజ ,ప్రశాంత్ మరియు ఏఎన్ఎంలు శ్యామల, మాధవి, యశోద మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపుకు భారీ స్పందన

- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు మెగా హెల్త్ క్యాంపుకు భారీ స్పందన
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు







**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 23** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయిలో " స్వస్త్ నారీ ససక్త్ పరివార్ అభియాన్ " 'ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమం కింద మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ రమ్య, జనరల్ మెడిసిన్ డాక్టర్ స్నేహ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమీనా,జనరల్ సర్జన్ డాక్టర్ అక్షయ్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి, చెవి ముక్కు గొంతు నిపుణులు సయ్యద్ నిడ ఆయేషా ఖాద్రి, చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రియాంత్, మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ రాజేందర్, దంత వైద్య నిపుణులు డాక్టర్ శశిధర్ పాల్గొన్నారు.ఉచిత శిబిరంలో 158 మంది రోగులు పరీక్షించుకున్నారు. అందులో అధికంగా స్త్రీ వైద్య నిపుణులు మరియు జనరల్ మెడిసిన్ కు రోగులు అధికంగా చికిత్స పొందారు. కొంతమందిని పై ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. 22 మందికి ఉచిత రక్త పరీక్ష నిర్వహించడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ షారోన్ షైని క్రిస్టినా తెలిపారు.ఉచిత ఆరోగ్య శిబిరంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ దేవపాలెం ఎం.ఎల్.ఎచ్.పి.లు కీర్తన మలేహ సుచరిత ల్యాబ్ టెక్నీషియన్ అనిత రాథోడ్,ఫార్మసిస్ట్ విజయలక్ష్మి,స్టాఫ్ నర్స్ గంగమణి ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అకస్మిక తనిఖీ









**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 23. (ప్రజాజ్యోతి)** మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చుక్కాపూర్ ఆయుశ్మాన్ ఆరోగ్య మందిర్ ( ఆరోగ్య ఉప కేంద్రం ) ను అకస్మిక తనిఖీ చేసినారు. ఇట్టి తనిఖీలో ఈ కేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టీ ఈ కేంద్రంలో వసతులు మెరుగు పర్చాలని సుచించారు. నీటి సరఫరా వసతి కల్పించడానికి తగు ఏర్పాట్లు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదెశించారు. ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో రోజుకి ఎంత మంది రోగులు వస్తారు, ఎంత మంది గర్భిణీ లకు పరీక్షలు చేస్తున్నారు అని ఆరా తీశారు. గర్భిణీ పరీక్షల కోసం కావలసిన ఎక్సామినేషన్ మంచాలు / టేబుల్స్ ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో అందుబాటులో లేని విషయం గమనించిన కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని అడుగగా అవి సరఫరా లేవని తెలుపగా మొత్తం ఎన్ని ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లకు మంచాలు / టేబుల్స్ అవసరం అవుతాయో ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని ఆదేశించినారు. గ్రామం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరియు డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ , జిల్లా ఉప వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. ప్రభు దయా కిరణ్ , వైద్య అధికారి డా. ఆదర్శ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పాటు
# నాణ్యమైన విద్య: గురుకుల పాఠశాల






**భిక్కనూరు, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి)** భిక్కనూర్ మండలంలోని సిద్దరామేశ్వర నగర్ లో గల గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సభావత్ రఘు మాట్లాడుతూ..పాఠశాల మరియు కళాశాలలో ఐదవ తరగతి నుండి 12వ తరగతి వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయి అని, ఇందులోమొత్తం విద్యార్థుల సంఖ్య 548 ఉండగా, ప్రతిరోజు ఉదయం రాగి జావా, పాలు మరియు అల్పాహారంగ విద్యార్థులకు ఇడ్లీ, బోండా, ఉప్మా ,పులిహోర ,కిచిడి మొదలైనవి ముఖ్యంగా ఆదివారం పూరీ లేదా చపాతి అందిస్తున్నామని, మధ్యాహ్న భోజనంలో ప్రతిరోజు గుడ్లు, అరటి పండ్లు, మూడు రకాల వంటకాలతో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని, సాయంత్రం అల్పాహారంగా బెల్లంపట్టి, మొలకెత్తిన ధాన్యాలు, అందిస్తున్నామని మరియు రాత్రి సమయంలో రెండు రకాల వంటలతో ఆహారాన్ని అందిస్తున్నామని ,నెలలో ఏడుసార్లు మాంసాహారం అందిస్తున్నామని తెలిపారు, దీనితో పాటు నాణ్యమైన విద్యను అందించే దిశగా సాయంకాలం అదనపు తరగతి గదుల నిర్వహణ జరుగుతుందని,విద్యార్థులకు తరగతి గదిలో అర్థం కాని విషయాలను ఈ సమయంలో తిరిగి బోధించడం జరుగుతుందని, వీటితోపాటు ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నెలలో ఐదు సార్లు వైద్య శిబిరాల నిర్వహణ కూడా జరుగుతుందని,నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తూ క్రీడల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.మండలానికి ఆదర్శంగా ఈ గురుకుల పాఠశాలను తీర్చిదిద్దడమే తమ తన లక్ష్యం అని" ప్రజాజ్యోతి" తో ప్రధానోపాధ్యాయుడు రఘు ముచ్చటించాడు.

# ఆయుర్వేద ధన్వంతరి జయంతి

**రామారెడ్డి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రభుత్వ దవాఖానలో ఘనంగా ధన్వంతరి జయంతి నిర్వహించి,ఆయుర్వేద వైద్య క్యాంప్ నిర్వహించిన ఆయుర్వేద వైద్యులు చైతన్య, రామారెడ్డి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా సురేష్, చైతాన్య, ఘనంగా ధన్వంతరి జయంతినీ నిర్వహించారు. వైద్యులు డా సురేష్ జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు చైతన్య మాట్లాడుతూ మన ఆరోగ్యం కి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఉండే మందులు ఆయుర్వేద మందులు వాడి ఆరోగ్యం ను కాపాడుకోవాలని చూచించారు. ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్నవి కావున ప్రతి ఒక్కరు ఈ మందులను వాడి మీ ఆరోగ్యం ను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం ఆయుర్వేద క్యాంప్ నిర్వహించి ఆయుర్వేద మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా.సురేష్,డా. సురేఖ, రమ్య,జానకమ్మ,పవన్ ,శ్రీధర్, రాజు,కవిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బతుకమ్మ పండగ ఏర్పాట్ల పరిశీలన

– బతుకమ్మ సంబరాలకు 10 లక్షల నిధులు మంజూరు
– మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ వెల్లడి



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** దుబ్బాక మున్సిపల్ లోని ధర్మాజీపేట ఏడవ వార్డులో చెరువు కట్ట వద్ద బతుకమ్మ పండగ ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడు ట్రాక్టర్తో శుభ్రం చేయించడంతో పాటు మట్టిని పోయాలని సిబ్బందికి సూచించాడు. బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ లో బతుకమ్మ పండగ ఏర్పాట్లకు రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.దుబ్బాక పట్టణంతోపాటు చెల్లాపూర్, దుంపలపల్లి, మల్లయ్యపల్లి, లచ్చపేట, చేరువాపూర్, ధర్మాజీపేట వార్డుల్లో బతుకమ్మ మెట్లను, పరిసరాలను శుభ్రం చేయించడంతోపాటు విద్యుత్ లైట్ల ఏర్పాటు, బతుకమ్మ మెట్లకు రంగులను వేయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది బుస్స ప్రవీణ్, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆర్థికసహాయం అందజేసిన మాజీ ఉప సర్పంచ్



**మిరుదొడ్డి, సెప్టెంబర్23, ( ప్రజా జ్యోతి :** మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండాపురం రాములు కుటుంబాన్ని మంగళవారం మాజీ ఉప సర్పంచ్ కనకయ్య 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు కుటుంబానికి అందేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట గ్రామస్తులు బాలా గౌడ్, నర్సింలు, రమేష్, బలరాం, విజయ్, దినేష్, కరుణాకర్, తోపాటు తదితరులున్నారు.

## ఈవీఎం గోడౌన్ వద్ద రక్షణ ఏర్పాట్ల పరిశీలన




**సిద్దిపేట, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఈవీఎం గోడౌన్ వద్ద రక్షణ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న ఈవీఎం గోడౌన్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గదులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి, రక్షణ చర్యలను పరిశీలించారు. అనంతరం మళ్లీ గోడౌన్‌ను సీజ్ చేశారు.గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించిన కలెక్టర్, గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు మాసాల సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోడౌన్‌ను సందర్శించామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ ప్రధాన ద్వారం, రూముల వద్ద రక్షణ చర్యలను పరిశీలించగా, భద్రతా ఏర్పాట్లు సవ్యంగా ఉన్నట్లు తేలిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, బిఎస్పీ నాయకులు బాలు, ఉమేష్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పెంకుటిల్లు

– ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్
– సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్



**కొమురవెల్లి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మండలంలోని శిథిలావస్థలో ఉన్న పెంకుటిళ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి ప్రాణాలను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఐనాపూర్ గ్రామంలో పార్టీ కమిటీ పర్యటన అనంతరం మాట్లాడుతూ.రాత్రి వర్షం కారణంగా సున్నం బుధవ్వ ఇంటి పెంకుటిల్లు కూలిపోగా, నిద్రిస్తున్న కుటుంబ సభ్యులు త్రుటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారని తెలిపారు. బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని, అలాగే మండలంలోని 11 గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను అధికారులు పరిశీలించి అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రమాదకర ఇళ్లను గుర్తించి తాత్కాలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజా పోరాటాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారీ, పుల్లంపల్లి సాయిలు, కానుగుల రాజు, పాశం చంద్రయ్య, పబ్బోజు నవీన్, దండు శంకర్, కర్రోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దివ్యదర్శనమిచ్చిన శ్రీ విద్యాధరి

– సకల శుభకరి శ్రీ విద్యాధరి



**ప్రజాజ్యోతి వర్గల్** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ గాయత్రి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. కాగా మొదటగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షణం, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూ పచార పూజ, రాజోపచార పూజలు, చండీ హోమం తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ సకల వేద స్వరూపం శ్రీ గాయత్రి మాత కాగా, అమ్మను ధ్యానిస్తే సకల శుభాలు కలుగుతాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా శ్రీ గాయత్రి దేవిని అనంత శక్తి స్వరూపంగా పూజిస్తుండగా, భక్తిశ్రద్ధలతో అర్చిస్తే సకల వెలుగులు ప్రసాదిస్తుందని వివరించారు.

### దసరా నవరాత్రుల ఉత్సవాలులో భాగంగా

## బాల త్రిపుర సుందరి అవతారంలో దుర్గామాత



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** పెద్ద శంకరం పేట మండలంలోని విరోజిపల్లి గ్రామంలో భక్తుల చేత ప్రత్యేక పూజలు అందుకున్న బాలా త్రిపుర సుందరి దేవి అవతారం లోని దుర్గా మాత... ప్రతీ ఏడు మాదిరిగా దసరా నవరాత్రుల ఉత్సవాలు విరోజిపల్లి గ్రామం లో భక్తుల అందరి సహకారము తో జై భవానీ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధ ల తో నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణ , కుంకుమార్చనలు భజనలు భక్తులను అలరించాయి. మహిళలు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సమాజం భక్తి భావం తోనే సోదర భావాలు సాధ్యమవుతాయని దేవి పూజ అర్చకులు రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుడి చంద్ర శేఖర్ తెలిపారు.

## ఘనంగా పోషణ మాస సంబరాలు









**టేక్మాల్ (ప్రజాజ్యోతి): సెప్టెంబర్ 23:** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషక పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్, సీడీపీఓ పద్మలత మాట్లాడుతూ.. పోషకాహారంపై చిన్నారులు, గర్భిణి స్త్రీలకు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ మునగ ఆకులో విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి.ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తూ 340 రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు.అనంతరం సూపర్వైజర్ కలాలి కృష్ణవేణి మాట్లాడుతూ.. పోషణ మాసం నెల రోజుల పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఆరోగ్యవంతంగా ఉండడం కోసం తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తలారి దీపిక, తలారి లక్ష్మి, ఏఎన్ఎం లు జయప్రద ,సావిత్రి, అంగన్వాడి హెల్పర్లు గడ్డం అమల, కోటంగారి దుర్గారాణి, గడ్డం స్వప్న, గడ్డం శ్రీలత, నవనీత, ఎండీ అసిఫా, కంకర శిరీష, క్యాసారం సంతు గర్భిణీ స్త్రీలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

### క్షతగాత్రుడికి పరామర్శించి 50000

## యాభై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తట్టు విశ్వనాథ్



**జహీరాబాద్, సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్ )** వారం కిందట కడమంచి కిషోర్ తండ్రి లక్ష్మయ్య వయస్సు 30 సంవత్సరాలు గ్రామము అనేగుంట మండలం జహీరాబాద్ బూచినెల్లి శివారులో హైవే రోడ్డు పై బైక్ స్కిడ్ కావడం వల్ల కింద పడి తలకు తీవ్ర గాయలై సంగారెడ్డి లోని ప్రైవేట్ ఆసుపత్రి (ధరణి) లో తలకు ఆపరేషన్ జరిగి చికిత్స పొందు తున్నారు.ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణకి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఆదుకోవాలని కోరగా తక్షణమే తన తమ్ముడైన తట్టు విశ్వనాథ్ కు తెలుపగా మంగళవారం సంగారెడ్డి లోని ఆసుపత్రికి చేరుకొని కిషోర్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తట్టు విశ్వనాథ్ 50000/- వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కిషోర్ కుటుంబ సభ్యులు కడిమించి ప్రేమలమ్మ లక్ష్మయ్యలు తట్టు నారాయణ మరియు తట్టు విశ్వనాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్, కోమారి కిష్టయ్య, కడిమించి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రంలో నైతిక

## గొర్రెల పెంపకం పద్ధతులపై అవగాహన కార్యక్రమం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్23** కృషి విజ్ఞాన కేంద్రం తునికి,మెదక్ జిల్లా లోహా నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో “నైతిక గొర్రెల పెంపకం పద్ధతులు” పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా హా డా. జనార్ధన్ రావు నర్సాపూర్ %రాణ%, హాజరై మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గొర్రెల సంఖ్య సుమారు 5 లక్షలుగా, మేకల సంఖ్య 4.5 లక్షలుగా ఉందని వివరించారు. మేక/గొర్రెల పెంపకం ప్రారంభించే ముందు మార్కెట్ సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు.గొర్రెలలో డెక్కన్, నెల్లూరు జాతులు,మేకలలో సిరోహి, జామునపరి జాతులు మెదక్ జిల్లాకు అనుకూలమని తెలిపారు.లాంబ్స్ (పిల్ల గొర్రెలు) 3 నెలలు దాటిన వయస్సులో కొనుగోలు చేయాలని సూచించారు. సంవత్సరానికి 4 సార్లు ప్రాజెక్టోల్ తో డీ%-%వార్మింగ్ చేయాలని చెప్పారు.జిల్లాలో పిపిఆర్ (పరుడు వ్యాధి), బ్లూ టంగ్ (నెలి నాలుక) వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని, కాళ్ల కుళ్ళు (ఫుట్ రాట్) నివారణ కోసం పొటాషియం పెర్మాంగనేట్ నీటితో కాళ్లు కడిగి, అవసరమైతే యాంటీబయాటిక్స్ వాడాలని వివరించారు. ఎటివైరస్ వ్యాక్సిన్ వెటర్నరీ వైద్యుల ద్వారా వేయించుకోవాలని. గొర్రె, మేకల పాక్స్ కు ఉచిత వ్యాక్సిన్లు లభిస్తున్నాయని వివరించారు.డా. యోగేష్ గడేకర్ మాట్లాడుతూ మాంసానికి డిమాండ్ సంవత్సరానికి 5 శాతం వృద్ధి చెందుతోందని, భారతదేశ సగటు వ్యక్తి మాంస వినియోగం 7 కిలోలు కాగా తెలంగాణలో అది 2.5 రెట్లు ఎక్కువగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 77% మంది మాంసాహారులు ఉన్నారని, ఈ సంఖ్య ప్రతి సంవత్సరం 3% పెరుగుతోందని వివరించారు. గొర్రెలు “ఫైవ్ స్టార్ అనిమల్” అని పిలవబడతాయని, వీటి నుండి మాంసం, పాలు, బూడిద (వూల్), తొక్కలు, ఎరువులు అన్నీ ఉపయోగకరమని చెప్పారు. గొర్రె మలాన్ని వర్మీ కంపోస్ట్ రూపంలో వాడి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. డా. బస్వా రెడ్డి గారు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల(%ఎజూశీ%) కార్యాకల్పాలను గొర్రెల పెంపకంతో సమన్వాయం చేయడం ద్వారా రైతుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగు పడవచ్చునని వివరించారు ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు గురించి కూడా అవగాహన కల్పించారు కార్యక్రమంలో %ఎతీ% శ్రీకాంత్,నాల్కర్ ఉత్పత్తి సంఘాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాశి పొరదేవికి బయలుదేరిన బతుకమ్మ తండావాసులు

– 21 రోజుల మాల ధారణతో

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 23** మండల పరిధిలోని బతుకమ్మ తాండ లో బంజారాల ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి 21 రోజుల మాల ధరించిన మాలాదారులు మాల విరమించుకోవడానికి మంగళవారం మహారాష్ట్రలోని బంజారాల కాశి పొరదేవి మాత ఆలయానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు తండాలోని ఆలయం వద్ద గురుస్వాములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పొరదేవి చేరుకొని ఈనెల 26 లలిత్ పంచమి శుక్రవారం రోజున మాలవిరమణ చేసుకుంటామని మాలాదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి పద్య నాయక్, డాక్య ,లాల్య , రమేష్ ,జగన్ , అనిల్ , శ్రీను, నరేష్, మహేష్, కిషన్ ,పత్లోత్ జగన్ ,దుర్గ్య, దశరథ్ ,ప్రవీణ్, మహేష్ కుమార్, మెగావత్ రమేష్ , ముడవత్, కుమార్ సిద్ధు, అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## టీబీ అవగాహన శిక్షణా సదస్సు



**కొండపాక, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దన్ రాజ్ , జిల్లా టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ప్రాజెక్ట్ ద్వారా మంగళవారం రోజున కొండపాక మండలంలోని తోగుట, కొండపాక, కుకునూరుపల్లి పిహెచ్.సి పరిధిలోని 16 సబ్ సెంటర్లకు చెందిన 25 మంది టిబి చాంపియన్స్ కు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ డిస్ట్రిక్ట్ లీడ్ బైటి రజనీకాంత్ , ఎస్.టి.ఎస్. రాజు, కొండపాక మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లాలో క్షయవ్యాధి కేసులు తగ్గించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అందిస్తున్న వైద్య సదుపాయాలను వివరించారు. టిబి చాంపియన్స్ అనగా, గతంలో టిబి వ్యాధికి గురై మందులు వాడి పూర్తిగా కోలుకున్న వారిని పిలుస్తారని తెలియజేశారు. వీరికి వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, చికిత్స విధానం గురించి పూర్తి అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం తమ తమ సబ్ సెంటర్ల పరిధిలో జరిగే గ్రామసభలు, మహిళా సంఘాల మీటింగ్లు, పాఠశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలకు టీబి గురించి వివరిస్తూ, తమ అనుభవాలను పంచుకోవాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి, టీబి ఇన్ఫెక్షన్ కేసులు తగ్గించడంలో, మరణాలు నిరోధించడంలో తమ వంతు సహకారం అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ నిర్వహించారు.

### శంభు లింగేశ్వర స్వామి

## భూమి కొరకు ఎమ్మార్వోకు వినతి

శంభు దేవుని పేరుపై 56 ఎకరాల భూమి సర్వేనెంబర్ 1044





**ప్రజాజ్యోతి వర్గల్** వర్గల్ మండలం కేంద్రంలోని అతి పురాతనమైన మహాశైవక్షేత్రంగా పేరొందిన శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం పేరుమీద పూర్వకాలం నుండి 56 ఎకరాల భూమి ఉండగా అందులో నుండి కొంత భూమి శ్రీ విద్యా సరస్వతి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది అది పోగా మిగతా మిగతా భూమి దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేసి న్యాయం చేయాలంటూ దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు శివదీక్ష సభ్యులు అర్చకులు కలిసి ఎమ్మార్వో కు వినతి ఇవ్వడం జరిగింది ఇట్టి విషయంలో సానుకూలంగా స్పందించి తగు న్యాయం జరిగేటట్లు చూస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అర్చకుడు జంగం వీరభద్రయ్య శివదీక్ష స్వాములు మామిళ్ల రాజు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి నర్సింలు యాదగిరి గణేష్ భాస్కర్ కరుణాకర్ రాజు నాన్నపురం స్వామి టేకులపల్లి నరేందర్ రెడ్డి నవీన్ బాబు కుమార్ గొల్ల కుమార్ గొల్ల రాజు బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపై పడ్డ చెట్లను

## తొలగించిన పోలీసులు



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 23, ( ప్రజాజ్యోతి ) :** గత రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి భారీ చెట్లు నేలకొరికాయి. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ఆరేపల్లి శివారులో చెట్టు రోడ్డుకు అడ్డంగా



పడడంతో వాహనదారులు తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాల ప్రాంతంలో మిరుదొడ్డి పోలీసులకు సమాచారం అందించారు. రోడ్డుకు చెట్టు అడ్డంగా పడితే తమ పని కాదనుకోకుండా వాహనదారుల శ్రేయస్కారాన్ని దృష్టిలో పెట్టుకొని, వెంటనే అక్కడికి ఎస్ఐ సమత తో పాటు కానిస్టేబుల్ బాలకృష్ణ, రాజు, శ్రీకాంత్ రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక పోలీసులు పడుతున్న కష్టాన్ని చూసిన అటుగా వెళ్లే వాహనదారులు సైతం పోలీసులకు సాయం అందించారు. ఒక గంట పాటు శ్రమించి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించారు. ఎవరికి ప్రమాదం జరగద్దని పోలీసులు చేసిన పనికి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. మానవత్వంతో తెల్లవారుజామున పోలీసులు చేస్తున్న పనిని చూసిన వాహనదారులు శభాష్ పోలీస్ అంటూ అభినందనలు తెలిపారు.

## ప్రజా పాలన కాదు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పాలన

– బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపాటు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** పాలకుల తప్పులను ఎత్తిచూపితే అక్రమ కేసులు బనాయించి ప్రశ్నించే గొంతుకులను నొక్కి వేస్తున్నారని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులపై మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ మండలం ఇంజాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొక్క మురళీధర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ కేసులు బనాయించారన్న విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం ఇంజాపూర్‌లోని బొక్క మురళీధర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించమని ప్రజల తరపున స్థానిక ఎమ్మెల్యేను ముఖ్యమంత్రిని ప్రశ్నించడమే నేరంగా భావించి ప్రశ్నించే గొంతుకులను అణచివేసే ధోరణి తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అక్రమ కేసులతో తాటాకు చప్పుళ్ళకు తాము భయపడే ప్రసక్తి లేదని బొక్క మురళీధర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన ధైర్యం చెప్పారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే ప్రజలే తిరగబడి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉంటాయని మంచిరెడ్డి కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి

– ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

## శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో దుర్గాదేవి అమ్మవారి దర్శనము



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి ప్రతినిధి :** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్‌బిఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవ రాత్రులలో రెండవ రోజైన నేడు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ దుర్గాదేవి అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలని అన్నారు. రేపు రెండవ రోజున శ్రీ గాయత్రి దేవి అలంకారములో దర్శనమివ్వనున్నారు అని అన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడు పట్నం మహేందర్ రెడ్డి

పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి సభ్యుడు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి దేశాలు మిత్రమండలి ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి మహేందర్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబోకే అందించి, శాలువాతో ఘన సన్మానం చేశారు. అనంతరం మాట్లాడిన సతీష్ రెడ్డి, మహేందర్ రెడ్డి పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేస్తారని అభిప్రాయపడ్డారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజా సేవలో మరింత చురుకుగా వ్యవహరించాలని మహేందర్ రెడ్డి పట్ల ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, భీమ్రావు, కంటెస్టాడి ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి, డివిజన అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ డైరెక్టర్ పనింద్ర కుమార్, రాజేష్ గౌడ్, క్రిస్టఫర్, జున్ను పాషా, భాష, అశోక్ ముదిరాజ్, పొడుగు అప్పారావు, కొమ్ము బాబు, మనోజ్, మహిళా నాయకురాలు వనజ, యమునా, వాణి, అభిమానులు పాల్గొని నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా అటవీ ప్రాంతాన్ని ఆక్రమిస్తున్న వాహనాలను పట్టుకున్న అటవీశాఖ అధికారులు





**యాలాల్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** యాలాల్ మండలపరిధిలోని రాష్ట్రం గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 109 సేనావత్ వెంకటేష్ తండ్రి శంకర్ సంగయ్య పల్లి గ్రామము అనే వ్యక్తి రాష్ట్రం గ్రామానికి చెందిన గ్రాఫర్ జెసిపి తో అడవిలో ఉన్న చెట్లను పొదలను తొలగిస్తుండగా జెసిబిని సీజ్ చేసినట్లు తెలిపారు వెంకటేష్ అనే వ్యక్తి గతంలో కూడా అటవీ ప్రాంతాన్ని చదును చేసి వ్యవసాయ భూములుగా మార్చుకున్నట్లు తెలిపారు ఇతర వ్యక్తులను అడవి చెట్లను నరకమని ప్రోత్సహించినట్లు తెలిపారు ఇటువంటి వ్యక్తి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు అడవి చెట్లను చదును చేస్తున్న జెసిబిలు బుల్డోజర్లను సీజేయడం జరిగిందని వివరించారు బానాపూర్ తాండకు చెందిన వ్యక్తి కూడా అడవి ప్రాంతాన్ని సగం చేసి వ్యవసాయ పొలాలుగా మార్చడం జరిగిందని తెలిపారు దీని మూలంగా అటవీ విస్తీర్ణం రోజు రోజుకు తగ్గిపోతుందని వాటిని కాపాడేందుకు సాయ శక్తుల పని చేస్తున్నామన్నారు ఇటువంటి వ్యక్తులకు సహకరించవద్దని యువకులకు చదువుకున్న మేధావులకు అధికారులు విజ్ఞప్తి చేశారు.

అటవీ ప్రాంతం విస్తీర్ణం తగ్గడంతో రానున్న రోజుల్లో వన్యప్రాణులకు రక్షణ కరువవుతుందని అన్నారు అడవి భూముల అభివృద్ధికి వన్యప్రాణుల రక్షణకు ఆటంకం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అటవిని నాశనం చేసే ఎటువంటి వాహనాలైనా సీజ్ చేసి కోర్టుకు సమర్పిస్తామని హెచ్చరించారు ఈ విధమైన సంఘటనలో రాజేందర్ ఎఫ్ఆర్ఓ కనకరాజు ఎఫ్ఎస్ఓ రాష్ట్రం వీరబాబు ఎఫ్ఎస్ఓ మరియు అటవీశాఖ అటవీశాఖ రక్షణ వాచర్లు యాదగిరి అఫ్రిద్ మహేష్ మరియు ఉమేష్ డ్రైవర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సుందరీ కరణ పేరుతో చెరువులను ఎండబెట్టిన అధికారులు





– బతుకమ్మలు నిమజ్జనం చేయకుండా వీలు లేని వైనం

– ప్రత్యామ్నాయ చర్యలు చూపని ప్రజా ప్రతినిధులు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** మియాపూర్ ముందు చూపు లేని పాలకులకు తోడు అధికారులు కూడా అలాగే తయారయ్యారు. యధా రాజా తథా ప్రజా అన్నట్లు వ్యవహారం ఉంది. తెలంగాణ లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన బతుకమ్మ పండుగను సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీకగా జరుకుంటారు. అలాంటి బతుకమ్మలు నిమజ్జనం చేయడానికి చెరువులను, కుంటల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. కానీ పాలకులకు, అధికారులకు అంత పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో బతుకమ్మ లు ఆడిన మహిళలు వాటిని నిమజ్జనం చేయడానికి మాత్రం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న చెరువులను కాళీ చేసి ఎండబెట్టారు. ఏదో తూ తూ మంత్రంగా కొన్ని చోట్ల ఏర్పాట్లు చేసి మమా అనిపించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మక్తా చెరువు ను ఎండబెట్టారు ....మియాపూర్ డివిజన్ లోని ముక్త మహబూబ్ పేట్ చెరువు ను సుందరీకరిస్తామని ఉన్న నీటిని బయటకు పంపేందుకు కట్టను తవ్వేసి చెరువు చుట్టూ పెద్ద గుంతలు తీసి అందులోకి వెళ్లకుండా చేశారు. బతుకమ్మలు ఆడిన మహిళలు బతుకమ్మ లు నిమజ్జనం చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు.

ఆదివారం రోజు ఎంగిలి పూల బతుకమ్మ లు నిమజ్జనం చేయడానికి వెళ్లి ఇద్దరు మహిళలు జారీ పడ్డారని తెలిపారు. భయపడిన మిగతా వారంతా ఒక్కనే ఉన్న గుడి లో ఉంచి వెళ్ళారు. ఎంతో పవిత్రంగా భావించే మహిళలు భక్తి శ్రద్ధలతో ఆడిన బతుకమ్మ లను నిమజ్జనం చేయడానికి వీలు లేకపోవడం తో గుడిలో ఉంచిన వాటిని మరుసటి రోజు మున్సిపల్ సిబ్బంది చెత్త వాహనాల్లో తరలించారని గ్రామస్థులు తెలిపారు. పవిత్రంగా భావించే బతుకమ్మలను ఇలా చెత్త వాహనాల్లో తరలించడం తగదని వేదన వ్యక్తం చేశారు.

**తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి ...** బతుకమ్మలు నిమజ్జనం చేయడానికి తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు తెలిపారు. ఇదే విషయం అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా

## భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని తీర్చిదిద్దుతాం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి) :** 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లోని "వైకుంఠ ధామాన్ని" బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో వైకుంఠ ధామాలను అభివృద్ధి పరిచామని, ఇందులో భాగంగానే ఇప్పటికే భగత్ సింగ్ నగర్ వైకుంఠ ధామంలో అనేక మౌళిక వసతుల కల్పించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా స్మశాన వాటికలో పెరిగిపోయిన చెట్ల పొదలను తొలగింపుతో పాటు నీటి సౌకర్యం, స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, స్నానాల గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, స్టోర్ రూమ్, వాచ్ మెన్ రూమ్, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి వసతులతో పాటు అన్నీ రకాల వసతులను ఏర్పాటుచేసిన చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈలు అశోక్ కుమార్, నాగరాజు, కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు దేగ కృష్ణమూర్తి, సదానంద్, చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ్ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను పార్టీలను మోసగించడంలో అరికెపూడి గాంధీ ఘనుడు

– గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని.. చేసేది ఆక్రమణలా..? – భూ ఆక్రమణలపై కాంగ్రెస్ సర్కార్ వెనకడుగు వెనుక మతలభేంటీ..?

– ప్రభుత్వ భూమి ఆక్రమించారని వస్తున్న ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పి నిజం ఒప్పుకోవాలి

– పేదోడిపైనే హైడ్రా ప్రతాపం.. తిమింగళాల జోలికి వెళ్లని అధికారులు – ఎమ్మెల్యే ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం – పార్టీ మారిన ఎమ్మెల్యేకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు

– భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయలో ధ్వజం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ ఆక్రమణలపై వస్తున్నఆరోపణలు నిజమేననేలా అరికెపూడి గాంధీ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సైతం దొంగలకు సహకరిస్తూ, పేదలకు కూడు, గూడు లేకుండా చేస్తుందన్నారు. గాజులరామారంలోని భూ ఆక్రమణలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకాడటం వెనుక మతలభేంటీ..? అని ప్రశ్నించారు. పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చిన హైడ్రా, ఆ భూమి పక్కనే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆక్రమించినట్లుగా వస్తున్న సర్వే నెంబర్ 307ని భూములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని.. చేసేది అక్రమాలు, ఆక్రమణలా..? అని ప్రశ్నించారు. ప్రజలు గెలిపిస్తే పార్టీ మారి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాస్తులను కాపాడుకునేందుకు పార్టీ మారారా..? అని ప్రజలు చర్చించుకుటున్నారని వెల్లడించారు. ప్రజలను, పార్టీలను మోసగించడంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఘనుడిగా కీర్తించబడుతున్నారని స్పష్టం చేశారు. ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ఉందన్నారు. పేదల తరుపున ఎప్పుడూ అండగా ఉంటూ వస్తున్నది కేవలం భారాస మాత్రమేనన్నారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క పేదవారికి అన్యాయం జరగకుండా కేసీఆర్ శ్రీరామ రక్షగా నిలిచారని గుర్తు చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై, అక్రమాలపై పోరాటం సాగిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## బస్తి బాటలో విద్యుత్ సమస్యల పరిశీలన

అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రానా ప్రతాప్ నగర్, కేఎస్ నగర్, ఆర్ కె సొసైటీ ప్రాంతాలలో మంగళవారం కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, టీజీఎస్ పిడీసీల్ డిఈ శ్యామ్‌కుమార్, ఏ ఈ రాకేష్ గౌడ్, వారి సిబ్బందితో కలిసి బస్తి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కార్పొరేటర్ విద్యుత్ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఎల్ టి లూస్ లైన్స్ సరిదిద్దడం, విరిగిన పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్‌లను షిఫ్టింగ్ చేయడం, ఇండ్లపైగా వెళ్ళే విద్యుత్ లైన్లను మార్చడం వంటి సమస్యలపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్, కోఆర్డినేటర్ వీరరెడ్డి, షేక్ సుభాన్, అబ్దుల్ రజాక్, మాధవ చారి, వెంకటేష్, శివ, యోగి రాజు, చాంద్ మియా, బాలరాజ్, లింగం, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

– హైదరాబాద్‌లోని అయన నివాసంలో అభిమానుల సందడి



**తాండూర్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం రోజు హైదరాబాద్ లోని అయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తాండూర్ నియోజకవర్గంలోని పలువురు అభిమానులు హైదరాబాద్ లోని మహేందర్ రెడ్డి నివాసానికి చేరుకున్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. అలాగే తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు తో పాటు పీపుల్స్ డిగ్రీ కళాశాల ఉద్యోగి వడ్ల నర్సిములు, మల్కాపూర్ జనార్దన్ రెడ్డి, అశోక్ లు మహేందర్ రెడ్డి కి గపుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## తాండూరులో బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభం

– నిర్వాహకులకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

– కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి



**తాండూర్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం శివాజీ చౌక్ సమీపములో బజాజ్ ఎలక్ట్రానిక్ షో రూమ్‌ను తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డిలు షోరూం నిర్వాహకులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం నిర్వాహకులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,తిరుపతిరెడ్డి, శ్రీరామ్ రెడ్డిలకు బొకేలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాండూర్లో అతిపెద్ద షో రూమ్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అదేవిదంగా ప్రజలకు సరసమైన ధరలకు ఎలక్ట్రానిక్స్ వస్తువులు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## తిరుపతి రెడ్డికి తాండూరులో ఘన సన్మానం

– ప్రత్యేక జ్ఞాపికను అందజేసిన శ్రీనివాసరెడ్డి, సరళ రెడ్డి దంపతులు



**తాండూరు సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డికి తాండూర్ పట్టణంలో ఘన సన్మానం లభించింది. పట్టణంలో ఏర్పాటు చేసిన బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతి రెడ్డి కొడంగల్ రోడ్డు మార్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుయని శ్రీనివాస్ రెడ్డి నివాసానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డిని శ్రీనివాస్ రెడ్డి సరళ దంపతులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. అనంతరం తాండూరు నియోజకవర్గ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజల విశ్వాసం ఎలా ఉంది అనే దానిపై ఆరా తీసినట్లు సమాచారం.

## ఘనంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన యాలల మాజీ జడ్పిటిసి సిద్దురాల శ్రీనివాస్



**యాలాల్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేంద్ర రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మంగళవారం బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసియాలాల మండల మాజీ జడ్పిటిసి సిద్దిరాల శ్రీనివాస్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడు పట్నం మహేందర్ రెడ్డి అని కొన్ని ఎడారు ఎన్నో పదవులు చేపట్టి తాండూరు ప్రజలకు ఎనలేని సేవలు చేయడం జరిగిందని అన్నారు ఆయన వెంబడి పట్నం మహేందర్ రెడ్డి అభిమానులు పాండుగౌడ్ రాములు సుభాష్ రెడ్డి లక్ష్మి నారాయణ ప్రసాద్ యాదగిరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కొండకల్ శంకర్ గౌడ్‌కు ఘన నివాళి కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు, అప్పటి శేరిలింగంపల్లి ఇంచార్జి, తన రాజకీయ గురువులు కీర్తిశేషులు కొండకల్ శంకర్ గౌడ్ 11వ వర్ధంతి సందర్భంగా నేడు ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా .ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి కొండకల్ శంకర్ గౌడ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అంజమ్మ ,రమేష్ గౌడ్,శామ్లెట్ శ్రీనివాస్, బాలమణి, తాహెర్ ,మాధవి ,బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# వీల్ చైర్ సరే దారి ఎక్కడ?

- అంజన్న దర్శనానికి అడ్డంకులు
- వృద్ధులు వికలాంగులకు తప్పని తిప్పలు

మల్యాల, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి: వీల్ చైర్ సరే దారి ఎక్కడ ? అని వృద్ధులు వికలాంగులు భక్తులు అంజన్న ఆలయ అధికారులను ప్రశ్నిస్తున్నారు. వ్యయ ప్రయాసలకు ఓర్చి అంజన్న దర్శనానికి వచ్చిన భక్తులకు అడ్డంకులు ఎదురవుతున్నాయి. కొండగట్టు గుట్టపై ఆలయం వెనుక వాహనాల రద్దీని తగ్గించడానికి ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వాహన పూజ



మండపం వద్ద గేటు ఏర్పరిచారు. ఆ గేటు ఏర్పాటు చేయడం వల్ల వాహన రద్దీ అయితే తగ్గింది కానీ వృద్ధులకు, వికలాంగులకు, నడవలేని భక్తులకు మాత్రం తిప్పలు తప్పట్లేదు. మంగళవారం అంజన్న దర్శనానికి వచ్చిన ఓ కుటుంబం వృద్ధ భక్తురాలి కోసం వీల్ చైర్ తెప్పించి తీసుకువెళ్లి ప్రయత్నం చేయగా గేటు తాళం చెవి లభించకపోవడంతో నలుగురి సహాయంతో గేటు అవతలికి తీసుకువెళ్లి వీల్ చైర్ ద్వారా స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు. ఆ కుటుంబ సభ్యులు అక్కడ ఉన్న ఉద్యోగిని ప్రశ్నించగా తనకు ఎలాంటి సంబంధం లేనట్లు ప్రవర్తించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను పట్టించుకునే నాధుడే కరువుపోవడంతో అంజన్న ఆలయ అధికారులపై ఆలయ ఈవో పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ కుటుంబ సభ్యులు అంజన్న దర్శనానికి వెళ్లారు. ఇట్టి విషయంపై ఆలయ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరగా ఎవరు

## గాజుల అలంకారం లో దర్శనం ఇచ్చిన నూకపెల్లి సరస్వతి దేవి అమ్మవారులి

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్23, ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ గుట్టపై ఆహ్లాద వాతావరణం లో కోలువై ఉన్న చదువుల తల్లి ప్రతి ఒక్కరినీ కాపాడుతున్న అమ్మ సరస్వతి మాత ఆలయంలో



మంగళవారం రోజున శరన్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి తదుపరి భక్తులచే హోమం నిర్వహించారు హోమం అనంతరం అమ్మవారి మూల విరాట్ కి గాజులతో అలంకారం చేసి భక్తులకు దర్శనము ఇచ్చారు పూజ కార్యక్రమంల అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలలో ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్23, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 సెప్టెంబరు 23 మంగళవారం రోజున భారత ప్రభుత్వం ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సంధర్భంగా ఆలయంలో ఆయుర్వేద దినోత్సవం జరుపినారు శ్రీ ధన్వంతరి దేవునికి ప్రత్యేక ఆరోగ్య పూజ కార్యక్రమము నిర్వహించి తదనంతరము, ఆయర్వేదం ప్రత్యేతక గురించి డాక్టర్ లక్ష్మన్ స్వామి, హైద్రబాద్, వారు చాల చక్కగా





వివరించారు. తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు స్వామి వారి ఆయుర్వేద ఆరోగ్య ప్రసాదము వితరణ చేశారు ఆయుర్వేద దినోత్సవము పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వడ్ల గట్ట రాజన్నకు, డాక్టర్ లక్షణ్ స్వామి, హైదరాబాద్ వారు ఘనంగా సత్కరించారు.
యిట్టి కార్యక్రమములో ఫౌండర్ చైర్మన్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, వొడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, నాయిని విద్యాసాగర్ రావు, వడ్ల గట్ట గోపి, వడ్ల గట్ట శంకర్, డాక్టర్ సింహాచలం లక్ష్మణ్ స్వామి, ఎనగందుల రవితేజ, జిందం కమలాకర్, ఎన గందుల హనుమండ్లు, దుర్గం సుధాకర్, మురుకుట్ల నిరంజన్, పడాల చంద్ర శేఖర్ గౌడ్, మామిడి పెల్లి కాంతయ్య, ఆచార్య అదిత్య హరిష్ దైవాజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల,సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు.డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ, మీపై కేసు ఉందని భయపెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం, డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపధ్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి ప్రజలు కు అవగాహన తప్పనిసరి అన్నరు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి



కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందే అని తెలిపారు.

ఎడిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజల కు జిల్లా పోలీసుల సూచనలు:

1. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరు.
2. మీపై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మకండి.
3. వెంటనే 1930 నెంబర్ (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి.
4. మోసపూరిత కాల్స్, మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దు.
5. ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించుకోవాలి.

# టీబి రహిత గ్రామాలు కావాలంటే ఛాంపియన్ ల పాత్ర కీలకం

## మండల వైద్యాధికారి డాక్టర్ సురేందర్

చొప్పదండి, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి): జిల్లా వైద్యాధికారి, డిటిసిఓ ఆదేశాల మేరకు క్షయ నివారణ విభాగం, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ – టీబి అలర్ట్ ఇండియా సహకారం తో గంగాధర ,రామడుగు ,చొప్పదండి మండల



వైద్యధికారుల ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబి చాంపియన్ ల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి,టీబి నోడల్ సూపెర్వైజర్ జాకీర్ హుస్సేన్, హెల్త్ సూపెర్వైజర్ శ్రీదేవి హాజరయ్యారు. డాక్టర్ సురేందర్ మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుండా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని, లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ చేయకుండా వెంటనే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా ట్రైనింగ్ మేనేజర్ సురేందర్ మాట్లాడుతూ భారత ప్రధాని ఆదేశాల మేరకు 2025నాటికి మన దేశంలో టీబి ని లేకుండా చేయడానికి అందరు టిబి వ్యాధి పైన అవగాహన కలిగి వుండాలని చెప్పారు. మంచి ఆహారం తీసుకోవాలని, వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావడం ద్వారా భారత దేశంలో టీబి వ్యాధిని అంతమోందించ వచ్చని అన్నారు. చొప్పదండి ఎస్ టి ఎస్ రఘునందన్ మాట్లాడుతూ టీబి ఛాంపియన్ శిక్షణా కార్యక్రమం కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారీగా పీహెచ్సీ సిబ్బంది సహకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణ పై శిక్షణ ఇస్తున్నామన్నారు.శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధినుండి విముక్తులను చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా క్షయ నివారణ విభాగం, జెనరల్ హెల్త్ సిబ్బంది, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సమన్వయంతో టీబి ఛాంపియన్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో టీబి వ్యాధిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది అనుపురం శ్రీను ,కొలిపాక వనిత, టీబి ఛాంపియన్ లు, ఏ ఎన్ ఎం లు,ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 23( ప్రజాజ్యోతి)

ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కరీంనగర్ రామ్ నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రదర్శనలో ఉంచిన ఆయుర్వేద ఔషధాలను, పలు రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించారు. ఇక్కడ యోగా కేంద్రంలో యోగాసనాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆసుపత్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ సహా ప్రభుత్వం నుంచి లభించే ఉచిత వైద్య సేవలు, ఔషధాల వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి అందజేస్తున్న సేవలను వివరంగా రోగులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవానికి మేలు చేసే యోగాసనాలను గురించి తెలియజేయాలన్నారు. ఆస్పత్రి ఆవరణను సుభ్రం చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, యునాని సీనియర్ మెడికల్ ఆఫీసర్ యసబ్



సుల్తానా, డి.పి.ఎం జి.ప్రవీణ్ కుమార్, ఆర్.నీరజ పాల్గొన్నారు.
హైపటైటిస్ వ్యాక్సినేషన్ పరిశీలన
వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న హైపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నేషనల్ వైరల్ హైపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా హైపటైటిస్ వ్యాధిగ్రస్తుల నుండి వైద్యులు, సిబ్బందికి వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల వైద్య సిబ్బందికి రోగ నిరోధక శక్తి పెరిగి కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ సమస్యలు నివారించవచ్చన్నారు. అనంతరం ఆస్పత్రిలోనే పలు విభాగాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్.ఎం.ఓ నవీనా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత పాల్గొన్నారు.

# స్వస్త్ నారి స్వ సక్త్ పరివార్ అభియాన్

రాజేంద్ర సిరిసిల్ల సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి)

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాలు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో నిర్వహించే వైద్య శిబిరాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల గారు ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమం ప్రత్యేక వైద్య నిపుణులతో నిర్వహించే వైద్య శిబిరాలను జిల్లాలోని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. డీఎంహెచ్వో ఈరోజు వైద్య శిబిరాలను అకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో తంగళ్ళపల్లి మండలంలోని చిన్న బోనాల గ్రామపంచాయతీ మరియు సిరిసిల్ల పట్టణంలోని పి. సుందరయ్య



నగర్ వైద్య శిబిరానికి వచ్చే మహిళ లను ఉద్దేశించి మాట్లాడుతూ నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్ లాంటివి పరీక్షలు నిర్వహించబడతాయని మరియు చెవి మెక్కు గొంతు వ్యాధి నిపుణులు (డాక్టర్ మోహనకృష్ణ) మహిళలు పరీక్షలు చేసుకొని నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ గురికాకుండా పొగాకు వాడకాన్ని నిషేధించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చినారు

# ఆర్నకొండలో దేవీ నవరాత్రి 20వ వార్షికోత్సవం


చొప్పదండి, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో మల్లికార్జున యువజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి దేవీ



నవరాత్రుల 20వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్, గంటల గంగారెడ్డి, భక్తులు అమరగొండగంగయ్య,ఏముండ్ల సతీష్, కుమార్,మల్లయ్య రాజు పెద్దాపురం,జాపరాజు, మల్లేశం, అమరగొండ రాజేశం, రాయుడు, ఏనుగుల మల్లేశం, రాపల్లి ఐలయ్య,గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వోసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ముస్తాబాద్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామానికి చెందిన కాసారాపు రాజేష్ కు అనారోగ్య


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

The Hon'ble Chief Minister desires that the treatment of Kasarapu Rajesh, S/O Rajaiah, H.No 6-83/A, Avunoor, KARIMNAGAR to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.5,00,000 (Rupees Five Lakh Only) to undergo TPVR.

With best wishes.

Yours sincerely,

సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

# బావుసాయిపేటలో ఓటు చోరీపై అవగాహన కార్యక్రమం

**రాహుల్ గాంధీ పిలుపుతో యూత్ కాంగ్రెస్ చైతన్యం.**

కోనరావుపేట: సెప్టెంబర్.23(ప్రజా జ్యోతి) మండలం లోని బావుసాయిపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఓటు చోరీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 231 వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు ప్రజలకు ఓటు విలువ, ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. ప్రతీ ఓటు దేశ భవిష్యత్తును నిర్మిస్తుందని,ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎక్కలదేవి శ్రీనివాస్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాకాల వినయ్,బూత్ అధ్యక్షులు జంగం దయాకర్,షేక్ అశ్రఫ్,నక్క నవీన్,చల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# స్కేటింగ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన త్రివేణి విద్యార్థి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన 2025-26 స్పోర్ట్స్ కాంపిటీషన్ లో త్రివేణి స్కూల్ కు చెందిన 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని యడ్లపల్లి దేవైశ్య శ్రీ ఉత్తమ ప్రజల కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈనెల 7,8 లో తేదీలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్



కాంపిటీషన్ లో అండర్ 10 మహిళా విభాగంలో యడ్లపల్లి దేవైశ్య శ్రీ రింక్ -4, రింక్ - 5, రోడ్ - 4 విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా విభాగ అధికారి తుంబురి సునీల్ రెడ్డి గారు పాల్గొని యడ్లపల్లి దేవైశ్య శ్రీ కి మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి ఖమ్మం జిల్లా ఖ్యాతి పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు మరియుయడ్లపల్లి దేవైశ్య శ్రీ ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెట్ట ఆంజనేయస్వామి నూతన కమిటీ ఎన్నిక

సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి)

పట్టణ శివారులోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాధు శివ,ప్రధాన



కార్యదర్శిగా మల్లూరు అంకమ్మరాజు,కోశాధికారిగా గోగినేని వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షుడుగా చీఫ్ సురేష్, జాయింట్ సెక్రటరీగా అల్లాడి రాము, ఉపకోశాధికారిగా ముద్దు వెంకటరమణ,ప్రధాన కార్యదర్శిగా కాసిన శ్రీను ను ఎన్నుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా మాధురి మధు, మదపాటి రవీందర్ రెడ్డి,కాలినేని కాంతారావు జగ్గవరపు చెన్నారెడ్డి,దేశ రెడ్డి కేశవరెడ్డి,గౌరవ సలహాదారులు ఉడతలేని అప్పారావు,చల్లగుండ్ల నరసింహారావు,సభ్యులుగా కాసిని చెన్నయ్య, చిట్టియ, పురోహితులు,భక్తులు ఉన్నారు.

# పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మంగళవారం పదవ జాతి ఆయుర్వేద దినోత్సవం ఖమ్మం నాయాబజార్ ప్రభుత్వ కళాశాల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ఎం అండ్ హెచ్ ఓ ఎస్ ఎఎం టి కళావతి బాయి, కౌన్సిలర్ తోట రామారావు,





ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి ఎస్ ఎం ఓ డాక్టర్ దశరత్ , క్యాంపు ఇంచార్జి డాక్టర్ వై. ఉపేందర్ , డాక్టర్ శంకర్. డాక్టర్ వెంకట్ లాల్ డా రాకేష్, డా స్వప్న , డాక్టర్ తణ్మయి , డీపీఎం బాబు , ఇతర వైద్య సిబ్బంది అన్సార్ ఫార్మసీస్ట్, శ్రీనివాస్ ఫార్మసీస్ట్, రాజప్రవీన్ ఫార్మసీస్ట్, జ్యోతి ఫార్మసీస్ట్, నరేష్ ఫార్మసీస్ట్, క్రాంతి ఎంఎన్ఓ , రాంప్రసాద్, రాజు ఎం ఎన్ ఓ లు వెంకట్ రాజు ఎస్ ఎన్ ఓ లు పాల్గొన్నారు.

## ఈనెల 25న గ్రంథాలయంలో బతుకమ్మ సంబరాలు

టేకులపల్లి,సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి ఆదేశాల మేరకు గ్రంథాలయ పాలకుడు ఆర్. నాగన్న ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25వ తేదీన ఉదయం11 గంటలకు తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం పత్రిక ప్రకటనలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యార్థులు, పుస్తక ప్రియులు తప్పకుండా గ్రంథాలయానికి విచ్చేసి బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.



# ఘనంగా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):** సింగరేణిలో మంగళవారం జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ,నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్మిక పక్షపాతి రజాక్ సింగరేణిలో ఒక సాధారణ ఉద్యోగిగా ఉద్యోగంలో చేరి, అంచలంచెలుగా ఎదిగి నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ,సహకారాలతో కార్మిక సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న నాయకుడు రజాక్ అని ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి సమస్య పరిష్కరిస్తాడని తెలియజేశారు. రజాక్ తన సేవలను సింగరేణి సంస్థలో



ఉన్న కార్మికులకే కాకుండా ప్రజా క్షేత్రంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన అన్నా అంటే నేను ఉన్న అని స్పందించే వ్యక్తి మహమ్మద్ రజాక్ అని సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్ లో కమ్యూనిటీ హాల్ , ఇండోర్ స్టేడియం,పోచమ్మ తల్లి దేవాలయం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు అని తెలియజేశారు. రజాక్ తమ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొత్తగూడెం మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చదువుకుంటున్నటువంటి పిల్లలకు పుస్తకాల పంపిణీ ఇతర సామాగ్రి సమకూర్చేవారని తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా రజాక్ ఎన్నో సామాజిక సేవలు చేసేవారని తెలియజేశారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ఇచ్చారని తెలియజేశారు.

ఇంకా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని,వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్ నాయకులు పొట్టి కిరణ్, రామచందర్,మురళి, ఆవునూరి రాజేశ్వరరావు, డి.శ్రీనివాస్,ఎం.రాజశేఖర్, కోటేశ్వర్,నజీర్,అన్వర్, అజ్మత్,శ్రీనాథ్,అరుణ్, దేగల రాజు,ధనాల రాము, నరేష్,బావు రమేష్ ,అశోక్, డి.రమేష్,బాజీ,సాహెబ్ కరీముల్లా,రావుల చంద్రశేఖర్,శెట్టిపల్లి నవీన్, దొడ్డపల్లి రమేష్,ఈర్ల నగేష్, బండి రామకృష్ణ,మురళి, రెడ్డి,బషీర్,చారి, మోహన్లాల్ కోరి,అజయ్,సందీప్,గుండె రమేష్,లక్ష్మణరావ, సుభాని ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి


**ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్లు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రివర్యులు,మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని,దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు,డ్రెయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్లు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు



పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంట అవసరాలకు సరిపడ ఎరువులను సరఫరా చేయాలి

**పత్తి దిగుమతి పై ఉన్న.11 శాతం సుంకం ఎత్తివేతను రద్దు చేయాలి: ఏఐయుకెఎస్**

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:

అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా( ఏ ఐ యు కె ఎస్) పాల్వంచ మండల కమిటీ



ఆధ్వర్యం లో మంగళవారం పాల్వంచ తాసిల్దార్ బాబురావు కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఏ ఐ యు కె ఎస్ కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి.కిషోర్ మాట్లాడుతూ అనునిత్యం రైతంగం యూరియా కోసం సొసైటీ కార్యాలయాల వద్దకు వెళ్లి క్యూలో నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో యూరియాను సరపరచేయాలని డిమాండ్ చేశారు ,అదేవిధంగా పత్తి పత్తి విదేశీ దిగుమతులపై 11 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింద నీ, మన ఎగుమతులపై అమెరికా 50 శాతం పన్నులను అమెరికా విధించింది పత్తి దిగుమతులపై 50 శాతం పన్నులను విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పోడు వ్యవసాయం అధికంగా ఉందని, కావున పోడు పట్టాల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిగా పరిష్కరించకపోగా అడవుల పరిరక్షణ పేరుతో పచ్చని పైరులను నాశనం చేస్తూ రైతులపై కేసులు పెట్టి బెదిరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు, మహిళలపై కూడా దాడులు దాడులు చేయడం సరికాదన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకోని ఫారెస్టు సిబ్బంది దాడులను కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు ,రైతాంగం పండించిన పత్తికి కనీసం మద్దతు ధర 10,075/ నిర్ణయించాలని , వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని, నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, ప్రగతిశీ మహిళ సంఘం అధ్యక్షురాలు,పద్మ, కుంజా భాస్కర్, రామ్ శ్రీను, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై వ్యాసరచన పోటీలు

సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి)

పట్టణంలోని అన్ని పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ పై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి



నాయుడు రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా మెగా బ్లడ్ క్యాంప్, స్వచ్ఛభారత్,మొక్కలు నాటే కార్యక్రమాలతో పాటు ఆపరేషన్ సింధూర్ పై డ్రాయింగ్,వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, దేశభక్తి భావన పెంపొందించుటకే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతుల తో పాటు కౌన్సిలేషన్ ప్రైసెస్ కూడా అందించినామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్,మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పాలనాగ సురేంద్రరెడ్డి,కార్తీక్ యాదవ్,మెరుగు శేషగిరిరావు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు బతుకమ్మ వేడుకలు

సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):

సంస్కృతికి, సంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ పండుగ వేడుకలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ ఉ



న్నత మహిళల పాఠశాలలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరవుతున్నారు కాబట్టి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మహిళా యూత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సత్తుపల్లి ప్రముఖులు ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలని వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు తెలిపినారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటల నిమిషాలకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సెంటర్ మీడియన్ హెూర్డింగ్ లను ప్రారంభించిన మట్టా దయానంద్

సత్తుపల్లి సెప్టెంబర్23(ప్రజా జ్యోతి):

పట్టణంలోని ఇటీవల నూతనంగా నిర్మించిన డివైడర్ లోని సెంటర్ మీడియన్ హెూర్డింగ్ లను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం రాత్రి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెూర్డింగ్ లు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఎవరైనా పబ్లిసిటీ కావాలనుకుంటే మునిసిపాలిటీ పర్మిషన్ తీసుకొని,వీటిని వాడుకోవచ్చని,దీని ద్వారా వారి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,శివవేణు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 వ ఆయుర్వేద దినోత్సవ శిబిరం నాకు అనూహ్య స్పందన

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:

జిల్లా కేంద్రం ఐన కొత్తగూడెం లోని కూలీలేన్ పాఠశాల సమీపంలో 10వ ఆయుర్వేద



దినోత్సవం సందర్భంగా మెగా ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో ఆయుర్వేదం యొక్క ప్రాముఖ్యత, ఆయుర్వేద మందుల ప్రయోజనాలు యోగా ప్రదర ప్రాముఖ్యత,, జీవనశైలి గురించి వైద్యులు వివరించారు. ఈ శిబిరం నందు రక్త పోటు, మధు మోహం, జీర్ణ సంబంధ వ్యాధులు, చర్మ సంబందిత వ్యాధులు, స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యులు పరీక్షించి, మొత్తం గా 320 మందికి మందులను పంపిణీ చేసినారు, ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ డా. వెంకేశ్వర్ రావు, డీ పీ ఎం డా. మహేష్ గౌడ్ శిబిరం ఇంచార్జ్ డా. ఎం. లావణ్య, జిల్లా లోని పలు



ప్రాంతాల్లో ఆయురవేద వైద్యం అందించే వైద్యులు డా. జి. అరుణ డా. ఈ ఉషా రాణి, డా. సుందర్, డా. బి జయ, డా. విజయశ్రీ డా. శ్రీదేవి డా. పవని డా. గీతా మాధురి ఫార్మసిస్టులు: వీరయ్య, రామకృష్ణ, సంతోష్ ఎస్.ఎన్.ఓ రవీ యోగా ఇన్స్ట్రక్టర్లు మరియు ఆశాలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి మాజీ కౌన్సిలర్ బి. సత్యభామ, ఏ జయప్రకాష్ జి విజయ సహాయ సహకారాలు అందించినరు.

## కుర్మామావతారంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు అత్యంత





వైభవంగా జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 60వ సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కుర్మామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి ఆలయ అర్చకులు తెల్లవారుజామున పంచామృతాభిషేకం తులసి అర్చన నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు వారు కుర్మామావతారంలో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు తెల్లవారుజామున నుండి ఆలయానికి పోటెత్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వృక్ష వాహనంపై ఆలయం చుట్టూ గోవింద నామాలు స్మరిస్తూ మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బ్రహ్మోత్సవాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు 9 అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్ జోషి తెలిపారు. కావున భక్తులు ఇట్టి బ్రహ్మోత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత దంత వైద్య శిబిరం

**ఇల్లందు, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి):** పట్టణంలోని ఆమ్ బజార్ లోని సాయి అడ్వాన్స్ డెంటల్ కేర్ వైద్యశాల





5 ఏళ్ళు పూర్తి చేసుకున్నందున మంగళవారం దంత రోగులకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దంత వైద్యురాలు డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ రూట్ కెనాల్, లేజర్ ట్రీట్మెంట్, ఇన్ ప్లాంట్స్, ఫిక్స్ టీత్, దవడ ఎముకలకు సంబంధించిన సర్జరీలు తదితర చికిత్సలు అందించబడతాయన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఇల్లందులో విజయవంతంగా డెంటల్ కేర్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా తనకు దంత వైద్య విభాగంలో అనుభవం ఉందని, అనేక పరీక్షలు నిర్వహించి రోగులకు సేవలు అందిస్తూ వస్తున్నామని తెలిపారు. ఫీజు కూడా రోగులకు అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని ఇల్లందు, పరిసర ప్రాంతాల దంత రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రేయ, డాక్టర్ లేఖన, డాక్టర్ రవి వర్మ, డాక్టర్ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

**హైదరాబాద్, సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (+ఖఅ+అ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కొమురం భీం జిల్లాలో జోరుగా మెడికల్ మాఫియా



### నాసిరకం మందుల విక్రయాలు

### సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

### చోద్యం చూస్తున్న అధికారులు

### అనుమతులు లేకుండా హాస్పిటల్‌లోనే మెడికల్ షాపులు

### డాక్టర్ ప్రిస్క్రిప్ట్ లేకుండానే మందుల విక్రయాలు

**ఆసిఫాబాద్/కొమురం భీం, జిల్లా క్రైమ్ రిపోర్టర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గిరిజనులు ఎక్కువగా నివసించే కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో విచ్చలవిడిగా మెడిక ల్ మాఫియా జోరుగా కొనసా గుతోంది. అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత ను ఆసరాగా చేసు కొని మెడికల్ మాఫియా జిల్లా లో యమా రెచ్చి పోతుంది. వైద్యారులు ధనార్జనే ధ్యే యంగా అమాయక గిరిజనుల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతు న్నారు. ఒక వైపు నకి లీ, నాసిర కం మందులు అంట గడుతూనే మరోవైపు ఎలాంటి అనుమతులు లేని, నిషేధిత మందులను కూడా



విచ్చల వి డిగా విక్రయిస్తున్నారు. ఎలాం టి అనుమతులు కుండానే హా స్పిటల్స్‌లో, గ్రామాల్లో మెడికల్ షాపులు నడుస్తున్నాయి. నిబంధ నలు అతిక్రమించి, ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పెద్ద ఎత్తున జరుగు తున్న ఈ మెడి కల్ మాఫియా పై ఇప్పటి వర కు పట్టించుకున్న దాఖలాలు లేవు. గుర్తింపు ఉన్న డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందు లు విక్రయించడం ఇక్కడ పరి పాటిగా మారింది. ఇప్పటికే ఈ మెడికల్ మాఫియా ఈ ప్రాంతంలో అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడు తున్న ఘటనలు అనేకం వెలు గు చూస్తున్నాయి. జిల్లాలోని అనేక మెడికల్ షాపులు య జమానుల పేర్లతో కాకుండా, ఇతరుల బినామీల పేరుతో షాపులు నడుస్తున్నాయి. బి ఫార్మసీ చదివిన విద్యార్థులు లేకపోయినా, నియమావళిని ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా వ్యా పారం సాగిస్తు న్నారు. ఈ విష యాలను చూసే మెడికల్ పర్య వేక్షణ ఉ న్నతాధికారులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ లు, కనీసం వైద్య శాఖ అధికారులు మాత్రం చూ సీ చూడనట్లు వ్యవహరిస్తున్నా రని స్థానికులు ఆ రోపిస్తున్నా రు.అక్రమంగా నడుస్తున్న ఈ మెడికల్ షాపులను వెంటనే మూసివేయాలని, వాటికి సహ కరిస్తున్న ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మేమంతా గిరిజనేతరులమే

మొదటిపేజీ తరువాయి..

మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉ త్తర్వులు జారీ అయ్యాయి.మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజలు వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉ త్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరపు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉ త్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## డీసీసీ అధ్యక్షుల నియామకంపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

నియమించబడిన పరిశీలకులు ప్రతి జిల్లాలో డీసీసీ అధ్యక్షుల ఎంపికపై సూపర్ పవర్స్ కలిగి ఉ ంటారు. దీని ద్వారా నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, సమగ్రంగా జరుగుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలోని డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పరిశీలకులు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు. అన్ని నియామకాలు, నియమాలు కఠినంగా పరిశీలించి, అనవసర అడ్డంకులు



లేకుండా అధ్యక్షులను ఎంచుకోవడం కోసం ఈ ప్రయత్నం జరుగుతోంది. పరీక్షల తర్వాత, పరిశీలకులు జిల్లా అధ్యక్షుల ఎంపికను ముగించి, ఆఇతఈ అధికారికంగా ప్రకటించనుంది. త్వరలోనే తెలంగాణలో ప్రతి జిల్లాకు డీసీసీ అధ్యక్షులు పూర్తి స్థాయిలో నియమించబడతారు. ఈ చర్య, కాంగ్రెస్ పార్టీలో లోకల్ లెవల్ నాయకత్వాన్ని పునర్వ్యవస్థీకరించడానికి, కేంద్రం , రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా ఉ ందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

మొదటిపేజీ తరువాయి..

ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేసిందని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో ప్రక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

వచ్చాయని అన్నారు. బీర్కూర్ ఎస్సీ వాడలో రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చే ఆలోచనలో ఉందని చెప్పారు. ఆగ్రో చైర్మన్ కాసుల బాల్ రాజ్, సొసైటీ- ఇన్‌ఛార్జ్ చైర్మన్ రాములు, శంకర్, శశికాంత్, రాములు, కాంతు రెడ్డి, బస్వరాజ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల్లో విభేదాలు..

మొదటిపేజీ తరువాయి..

ఆదేశిస్తూ, లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. భూపతి తన ప్రకటనలో కల్పుల విరమణ, శాంతి చర్చలకు మద్దతు చూపినట్లు చెప్పినప్పటికీ, కేంద్ర కమిటీ మాత్రం దీన్ని తప్పుగా ప్రచార పరుస్తున్నట్లు పేర్కొంది.భూపతి, మల్లోజుల కోటేశ్వరరావు ఎలియాస్ కిషన్‌జీకి తమ్ముడు కావడం, ఆయన వ్యక్తిగత అభిప్రాయాలను పెద్దపీటలో ఉంచడం, పార్టీ ఏకత్వానికి మినహాయింపు కలిగిస్తున్నట్లు పార్టీ అధికారులు అభిప్రాయపడ్డారు. వాస్తవానికి, గత కొన్ని సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నప్పటికీ, భూపతి ప్రకటన ద్వారా విషయాలను వక్రీకరించడం, పార్టీ లో అంతర్గత విభేదాలను మరింత బలపరిచిందని చెప్పవచ్చు. అలాగే, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అభయ్ పేరుతో కొత్త లేఖ విడుదలై, పార్టీ మారిన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది. లేఖ ప్రకారం, పార్టీ తన సాయుధ ఉద్యమాన్ని తాత్కాలికంగా విరమించి, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యమ సంస్థలతో కలిసి చర్చలకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్, కేంద్ర హోంశాఖ, రాష్ట్ర ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ప్రతినిధులతో సమన్వయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. లేఖలో, గతంలో భూపతి చేసిన ప్రకటనలను కేంద్ర కమిటీ తిరస్కరించిందని, ఆయుధాలను వదిలించే ప్రక్రియలో



ప్రజల ప్రయోజనాన్ని ముందుగా ఉ ంచుతూ, పార్టీ విధానాన్ని అనుసరిస్తున్నట్లు వివరించారు. ఇంతకుముందు, ప్రధాన కార్యదర్శి బసవరాజు మృతి తర్వాత తిప్పిరి తిరుపతి నేతృత్వంలో కొత్త నేతృత్వం ఏర్పడి, భూపతి ప్రకటన విడుదల కావడం సంచలనంగా మారింది. అదనంగా, ఫోటోతో లేఖ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చనీయ అంశంగా మారింది. భవిష్యత్తులో శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతున్నట్లు లేఖలో వివరించారు.మావోయిస్టు పార్టీ, తన ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చలను కొనసాగించేందుకు, ఒక నెలలు వ్యవధి కింద పార్టీ సహచరులను, జైల్లో ఉన్న సభ్యులను సంప్రదించాలని, దారితప్పకుండా ఉ ద్దేశించిన విధంగా ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ పరిణామాలు పార్టీ అంతర్గత విధానాలకు, భవిష్యత్తు వ్యూహాలకు, ఆయుధాల నియంత్రణకు, శాంతి చర్చల ప్రణాళికలకు కీలక ప్రభావం చూపుతాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

# జిల్లా కేంద్రంలో భక్తిశ్రద్ధలతో దుర్గా నవరాత్రోత్సవ ప్రారంభం







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 23. ( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో సోమవారం రోజున ప్రజలు భక్తిశ్రద్ధలతో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సంవత్సరం ఈ ఉత్సవాలు 11 రోజులు జరిగి దసర పండుగ , విజయదశమి రోజు దుర్గ అమ్మవారి విగ్రహ నిమజ్జనంతో పరిసమాప్తమవుతుంది. సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు కావడంతో, అనేకమంది భక్తులు దుర్గ భవాని దీక్షలు స్వీకరించారు . జిల్లా కేంద్రంలోని స్థానిక నందిగుండం దుర్గా అమ్మవారి ఆలయంలో అలాగే బాగులవాడ వీరాంజనేయ స్వామి దేవాలయంలో దుర్గా అమ్మవారి ఉత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే అనేకమంది మహిళలు, స్వాములు దుర్గ దీక్షలు తీసుకొని మాల ధారణ చేసుకున్నారు .బాగులవాడలో గత 45 సంవత్సరముల నుంచి దుర్గా అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడి నిర్వాహకులు ఉత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేశారు అక్కడ దుర్గా అమ్మవారి అర్చకులు అయినా ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి శోడషోపచార పూజలు నిర్వహించిన అనంతరం అనేకమంది మాతలకు స్వాములకు దుర్గా దీక్ష మాల ధారణ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య కళ్యాణ్ మాలధారణ చేసుకున్న స్వాములను ఉద్దేశించి మాట్లాడుతు అమ్మవారి దీక్ష పరమ పవిత్రమైనదని, ఈ దీక్షా సమయంలో ప్రతి ఒక్కరూ దీక్ష నియమాలను తప్పకుండా పాటించాలని అలా పాటించని యెడల దీక్ష స్వీకరించరాదని ఆయన హెచ్చరించారు . అలాగే స్వాములకు దీక్ష నియమాలను ఆయన వివరించారు. సాయంకాలము 7 గంటల ప్రాంతంలో దుర్గా అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుతో ఆలయానికి తీసుకువచ్చి మొదటగా అఖండ జ్యోతి ప్రజ్వలన , గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం ,నవగ్రహ పూజ, అంకురార్పణ చేసి అమ్మవారికి ప్రాణప్రతిష్టతో పూర్ణ కళశాన్ని స్థాపించారు ,మొదటి రోజు అమ్మవారిని శైలపుత్రి అమ్మవారిగా, స్వర్ణకవచాలంకృత దుర్గా అమ్మవారిగా ,బాల త్రిపుర సుందరి అమ్మవారిగా అలంకరించి అమ్మవారికి షోడశోపచార పూజలు గావించిన తర్వాత అమ్మవారిని అష్టోత్తర శతనామాలతో అర్చన చేశారు. అనంతరం మహా నివేదన ,హారతి ,మంత్రపుష్పం చేసి భక్తులకు ఆశీర్వచనములు అందించి, ప్రతి ఒక్కరికి అమ్మవారి తీర్థప్రసాదములతో ఈరోజు పూజా కార్యక్రమం పరిసమాప్తం చేశారు.

# నిండుకుండలా ఖానాపూర్ ఉత్తర వాహిని గోదావరి

– ప్రస్తుత, సమస్యలకు రానున్న పుష్కరాలకు నిధులు వెచ్చించి వసతులు సమకూర్చాలి

– ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు వినతిస్తున్న ప్రజలు







**ఖానాపూర్ సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గల పవిత్ర ఉత్తర వాహిని గౌతమి తీర గోదావరి నిండుకుండల జల కాంతితో పరవాళ్ళు తొక్కుతుంది గోదారి నది అందాలని తిలకించేందుకు ప్రజలు తండోపతండాలుగా చేరి సంతోషం వ్యక్తం చేస్తున్నారు అయితే రానున్న రోజుల్లో గోదారి పుష్కరాల సందర్భంగా అత్యధిక నిధులు వెచ్చించి గోదారి సమస్యలతో పాటు సౌకర్యాలను మెరుగుపరిచి పుష్కరాలకు వచ్చే భక్తులకు మేలుతో పాటు ఈ ప్రాంతం మెప్పు పొందేలా ఆదివాసి పోరు బిడ్డ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా జంకు బొంకు భయం లేక ఏకపక్షంగా అభివృద్ధి ధ్యేయంగా వ్యవహరించే స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఈ గోదారి నది పై రానున్న పుష్కరాల దృశ్య దృష్టి సారించాలని కోరుతున్నారు గత కొన్ని రోజులుగా కుండపోతగా కురుస్తున్న వరదలకు వర్షాలకు నిండుకున్న గోదావరి శోభాయ మానంగా కనిపిస్తున్న సమస్యలు ఉన్నాయి ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ ప్రాంతంలో గల ఈ గోదావరి నది నలదిక్కుల వ్యవసాయ భూములు కలిగి ఉండి రైతులు రాకపోకల తో పాటు పట్టణ గీతా కార్మికులు గౌడన్న లకు ఈ గోదారి నుండి అవతలి ఒడ్డుకు తాటి ఈత వనాలకు చేరెందుకు మార్గం కూడా ఇలాంటి సమయంలో కావలసిన పరిస్థితి ఎంతైనా ఉంది అలాగే పట్టణంలోని రైతాంగం తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఇటు వైకుంఠ దామం వైపు అటు మద్దుల వైపు,పుష్కర ఘాట్ నిర్మించిన ప్రాంతంలో సరైన రహదారి లేక నీరు నిండి రోడ్లు జామై వ్యవసాయ పనులకు పోలేని పరిస్థితుల్లో ఉన్నందున ఎత్తయిన సిసి రోడ్డు నిర్మాణాల నిర్మించి ఇరుపక్కల చెక్ డాం కట్టించాల్సిన అవసరం ఉందని రైతులు ఎమ్మెల్యే బొజ్జపటేలను కోరుతున్నారు ముఖ్యంగా చివరి మజిలీ అయిన గోదావరి తీరాన దహన సంస్కారాలకు నిర్మింపజేసిన వైకుంఠధామాలు సైతం నీటిలో పూర్తిగా మునిగిపోవడం జరిగింది దీంతో మరణించిన వ్యక్తులకు దహన సంస్కార లకు అనేక ఇబ్బందులు కలిగించాయి దీనికి శాశ్వత పరిష్కారాన్ని ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కోరుతున్నారు గతంలో జరిగిన పుష్కరాలకు నిధులు అంతంత మాత్రమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 2003 జూలై 30 నుండి ఆగస్టు 11 వరకు గోదావరి నది పుష్కరాలను గుర్తించి అప్పటి సర్పంచ్ కల్వకుంట్ల రత్నకుమారి నారాయణ చేసిన అభివృద్ధిలో భాగంగా గోదావరి కి అడ్డుకట్టను పటిష్టంగా కట్టడం వల్ల నేటికీ అది చెక్కుచెదరకుండా గీత కార్మికులకు గౌడ్ అన్నలకు మేలు చేకూర్చింది మొట్టమొదటి తెలంగాణ ప్రభుత్వంలో 2015 జూలై 14 నుండి 25 వరకు 12 ఏళ్లకోసారి వచ్చే గోదారి పుష్కరాల్లో ఈ గోదారికి అత్యంత సదుపాయాలు సమకూర్చడంలో విఫలమయ్యారు అయితే రానున్న 2027 జూలై 23 నుండి ఆగస్టు 3 వరకు జరిగే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రాతినిథ్యం వహిస్తున్న ఖానాపూర్ పట్టణ ఈ ఉత్తర వాహిని గోదారి తీరానికి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి లక్షలాదిమంది పుష్కర స్నానాలు ఆచరించే గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కర ఘాట్లతోపాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న పుష్కరాలకు ముందు చూపుగా ప్రతిష్టాత్మకంగా చేపట్టేందుకు ఇప్పటినుండే సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు గోదావరి తీర ప్రాంతాల్లో గల ఆలయాల అభివృద్ధి చేయాలని నిర్ణయించడం హర్షనీయం ముఖ్యమంత్రి కి అత్యంత సన్నిహితులుగా పేరు ఉన్న స్థానిక శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ నియోజకవర్గాల్లోని ఖానాపూర్ కడెం మండలాల్లో గోదావరి పరివాహక ప్రాంతాల్లో గల ఆలయాలను ఇప్పటినుంచే గుర్తించి అభివృద్ధికి నాంది చేకూర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు లిఅభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి లి ప్రస్తుతం నిండుకుండలా ఉన్న గోదావరి సమస్యలు తీర్చేందుకు రైతులకు గీత కార్మికులకు సౌకర్యాన్ని కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు నీట మునిగిన వైకుంఠ దామాలను సైతం భవిష్యత్తు పరిష్కారం కల్పిస్తామన్నారు దీంతోపాటు రానున్న పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించిన మేరకు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ పట్టణ గోదావరి పుష్కర ఘాట్ తో పాటు ఇతర గ్రామా ప్రాంతాల్లో గల గోదావరి నదికి పుణ్య స్నానాలు ఆచరించే ప్రజలకు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు పరివాహక ప్రాంతాల్లో (సమీపాన)గల ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ “ప్రజా జ్యోతి “పాత్రికేయులతో చరవానిలో వెల్లడించారు.

## ప్రియదర్శినినగర్‌లో
# ప్రారంభమైన దుర్గ నవరాత్రి ఉత్సవాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 23 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ దక్షిణ భాగం లయన్స్ క్లబ్ లో సోమవారం వైభవంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో సోహిని వెంకటి లక్ష్మి దంపతులు విగ్రహ దాతలుగా వ్యవహరించగా, వేద పండితులు గోవిందుల శ్రీనివాసచార్యుల వైదిక నిర్వహణలో ప్రతిరోజు దుర్గా దేవికి పూజా కార్యక్రమాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రోజువారి అమ్మవారి అవతారాలకు సంబంధించిన అలంకరణలు చేసి ఆ అమ్మవారి అష్టోత్తర శతనామాలతో అర్చనలు జరుపుతూ, వివిధ రకాల నివేదనలు చేస్తామని అక్కడి భక్తులు తెలిపారు. అంతేకాకుండా శ్రీనివాస్ ఆచార్యులు ప్రతినిత్యం శ్రీ చక్రానికి శ్రీ సూక్తసాహితముగా అభిషేకం చేసి లక్ష్మి అష్టోత్తర శతనామార్చన వైభవంగా నిర్వహిస్తారని వారు తెలిపారు. అలాగే మహిళలు పూజ అనంతరం బతుకమ్మ ఆడి ఆనందంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపను పొందుతారని నిర్వాహకులు తెలిపారు.

# ఏటీఆర్, ఆడిట్ అబ్జర్వేషన్‌పై శిక్షణ

**హైదరాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం రోజు ఏటీఆర్ (అక్షన్ టేకన్ రిపోర్ట్), ఆడిట్ అబ్జర్వేషన్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక నిర్వహణ పై కూడా విస్తృత శిక్షణ ఇవ్వబడింది. కార్యక్రమానికి ఏపీఎం ప్రసన్నకుమార్ మార్గదర్శకత్వం వహించగా, సిబిఓ ఆడిటర్ సంగమేష్ శిక్షణా అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పుస్తక నిర్వహణ పై కూడా విస్తృత శిక్షణ ఇవ్వబడింది. కార్యక్రమానికి ఏపీఎం ప్రసన్నకుమార్ మార్గదర్శకత్వం వహించగా, సిబిఓ ఆడిటర్ సంగమేష్ శిక్షణా అంశాలను వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప, కార్యదర్శి అంబలక్ష్మి, సీసీఎస్ ప్రతినిధులు రాములు, రమేష్, రాజేశ్వర్, రాజయ్య, శేఖర్, కాంతిరెడ్డి, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా బృంద సభ్యులకు ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత, పుస్తక నిర్వహణలో ఖచ్చితత్వం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

## కొనసాగుతున్న
# శ్రీ అష్టభుజ వేణుగోపాలస్వామి నవరాత్రి ఉత్సవాలు

**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన శ్రీ అష్టభుజ వేణుగోపాలస్వామి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రామస్తులు ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాత్రి వేళలో స్వామివారిని ప్రత్యేక వాహనంలో కూర్చోబెట్టి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో వచ్చి స్వామిఝారిని దర్శించుకుంటారు. స్వామివారు ఈ రూపాలలో దర్శనమిస్తాడు. గరుడ వాహనం. సూర్యప్రభ వాహనం, అశ్వ వాహనం, శేష వాహనం, గజ వాహనం, హంస వాహనం లలో స్వామివారిని ఊరేగిస్తారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ అష్టభుజ వేణుగోపాల స్వామిని దర్శించి పూజిస్తే కష్టాలు తొలగుతాయని భక్తుల నమ్మకం. కావున అధిక సంఖ్యలో భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు.

## హాస్పిటల్ సమస్యల
# పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష

– దీక్ష భంగం చేసిన పోలీసులు



**నార్నూర్(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రి లో సౌకర్యాలు కల్పించాలంటూ 30 పడకల సామర్థ్యం ఉన్నప్పటికీ మౌలిక సౌకర్యాలు మరియు ఆసుపత్రిలో వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో బిజెపి మండల అధ్యక్షుడు రాథోడ్ బిక్కు మంగళవారం చేపట్టిన హాస్పిటల్ సమస్యల పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష ను నార్నూర్ పోలీసులు భంగం చేశారు. దిక్ష భంగం చేసిన విషయాన్ని తెలుసుకున్న బిజెపి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ హుటా హుటి నార్నూర్ కు చేరుకొని మండల అధ్యక్షులు దిక్కు మరియు జిల్లా అధ్యక్షుడు చాళుర్కార్ ప్రకాష్ చేపడుతున్న దీక్షకు సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రతోనే దీక్ష ను భంగం చేసినట్లు వారు మండిపడ్డారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు బోలా నాయక్



## శ్రమదానంతో గుంతలను
# పూడ్చిన రత్నాపూర్ కాండ్లి యువకులు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా రత్నాపూర్ కాండ్లి శివారులో గల డబుల్ బెడ్ రూమ్ సమీపమున నిర్మల్ నుండి ఖానాపూర్ వెళ్లే జాతీయ రహదారిపై పడ్డ గుంతలను మంగళవారం రోజున రత్నాపూర్ కాండ్లికి చెందిన యువకులు గడ్డం హరీష్, నరేష్, మోహన్, ప్రవీణ్, నరేష్ లు కలిసి వచ్చిపోయే వాహనాదారులకు గుంతలు ప్రమాదంగా మారడంతో తమ సొంత ఖర్చులతో ముందుకు వచ్చి శ్రమదానంతో వారు గుంతలను పూడ్చివేశారు. గుంతలను పూడ్చిన వారిని వాహనదారులు గ్రామస్తులు అభినందించారు.

## హెచ్ సి నుంచి ఏఎస్ఐగా
# పదోన్నతి పొందిన కలాల నరేందర్



**అదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పట్టణంలో విద్యు త్ శాఖ ట్రాన్స్ కోలో ఫ్లయింగ్ స్క్వాడ్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కలాల నరేందర్ కు ఏఎస్ఐగా పదోన్నతి లభిం చింది. ఈ మేరకు ఎస్పీ అఖిల్ మహజాన్ డిపిఓ కార్యాల యంలో మంగళ వారం నరేందర్ భుజస్కంధం పై పదోన్నతి స్టార్ చిహ్నం పెట్టి అభినం దించారు. హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా కలలా నరేందర్ ను ఆఫీస్ సిబ్బంది శాలువాతో సత్కరించి మీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సన్మానించిన వారిలో హెచ్ సి నాగరాజు, మహేష్ ,రాకేష్ ,గోపి ఉన్నారు.

## గంజాయి సాగు చేస్తే
# కఠినమైన చర్యలు తీసుకుంటాం

నార్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి ప్రభాకర్




**నార్నూర్ (ప్రజా జ్యోతి)** మంగళవారం మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నార్నూర్ మండలం నార్నూర్ పంచాయతీ పరిధి లో నార్నూర్ విజయనగర కాలనీ చెం దిన కినక జుగు ఏ జగదిరావు తండ్రి లింగు తను కౌలు కు తీసుకున్న వ్యవసాయ చేను లో గంజాయి సాగు చేస్తున్నట్లు పక్కా సమాచారం అందిన మేరకు పోలీసుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 44 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి మొక్కల విలువ రూ. 4,40,000/- రూపాయిలు ఉంటుందన్నారు. జుగు ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని పేర్కొన్నారు. వారి వెంట ఎస్సైలు కె.అఖిల్, నార్నూర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జగదంబ మాతను
# దర్శించుకున్న గజానంద్ నాయక్



**నార్నూర్ (ప్రజాజ్యోతి)** మహారాష్ట్రలోని కెళపూర్‌లో కొలువైన జగదంబ మాతను సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి సర్వజన హి తాన్ని కోరుకున్నారు. వారితో పాటు శేషరావ్ రాథోడ్, పెంటన్న, సురేష్ ఉన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తక్షణమే తొలగించాలి

**లంబాడీలకు ఎస్టీ ధ్రువపత్రా లు ఇవ్వకూడదు**

**స్థానిక ఎన్నికల్లో ఎస్టీ రిజర్వు స్థానాల్లో లంబాడీలకు పార్టీ లు టికేట్లు ఇవ్వకూడదు**

**కదం తొక్కిన ఆదివాసి గిరిజ నులు**

**ఊరూరా మహా పాదయాత్రలు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి): ఆదివాసీల మహా పాదయాత్ర లు ప్రారంభించారు. ఎస్టీ జా బితా నుంచి లంబాడాలని తొ లగించాలని సుప్రీంకోర్టు కోరిన నివేదిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు వెంటనే పంపించి ఆదివాసీ ల పక్షాన నిలబడాలని, ఆక్ర మంగా వలస వచ్చి నివసిస్తు న్న లంబాడాలకు ఎస్టీ కులధృ వీకరణ పాత్రలు జారీ చేయ కూడదని, త్వరలో



జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో లంబాడీ లకు టికెట్లు ఇవ్వకూడదని తదితర డిమాండ్ లతో మంగ ళ వారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తాంసి మండల కమిటీ, పం చాయతీ రాయి సెంటర్ 9 తె గల సంఘాలు అంబు గావు నుంచి తాంసి మండల తహసి ల్దార్ కార్యాలయం వరకు ర్యా లీ నిర్వహించి అక్కడున్న స్థాని క తహసిల్దార్ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ మాట్లాడుతూ మే ధావులు,విద్యావంతులు, బు ద్ధి జీవులు అందరు కూడా ఆది వాసి పక్షాన నిలబడి ఆదివా సులకు న్యాయం జరిగే విధం గా వాళ్లతో నిలబడాల్సిన అవ సరం, సమయం ఆసన్నమైంద ని అన్నారు. అమాయకమైన ఆదివాసులు అక్రమ వలసలు వచ్చిన లంబాడాలు వారి రిజ ర్వేషన్లను దొంగలించి విద్యా ఉ ద్యోగం రాజకీయం ఉపాధి, అ వకాశాలు సంపూర్ణమైన రిజ ర్వేషన్ దోచుకున్నారని ఈ రో జు ఆదివాసులు 50 సంవత్స రాల నుంచి అట్టు అడుగు న న్నిటియబడ్డారని అన్నారు. ఆ దివాసులు ఇప్పటికి కూడా జ ల్, జంగల్, జమీన్, కొరకు బు క్ టీ విముక్తి కొరకు స్వచ్ఛ స మానత్వం కొరకు పోరుబాట పెడుతున్నారని, ఆదివాసీలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అన్ని రాజ్యాంగ పరంగా కావ చ్చు, ఉ ద్యంగా పరంగా కావ చ్చు, ఉపాధి పరంగా కావచ్చు, రాజకీయంగా కావచ్చు, సర్వ హక్కులను లంబాడాలు దో చుకుని వారు అభివృద్ధి చెంది నేడు రాజకీయ పార్టీలకు భ యపెట్టే విధంగా ఎదిగినారని అన్నారు. ఈరోజు వాళ్ళు సా మాజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా ఎంతో ఉ న్నతమైన స్థ లంలో ఉన్నారని, ఈ దేశానికి రాష్ట్రానికి వారి ద్వారా ఆదివా సుల ఉనికిని కోల్పోయే ప్రమా దంలో ఉన్నదని, ఈ విషయా న్ని మేధావులు, విద్యావంతు లు ప్రతి రాజకీయ నాయకులు గ్రహించే ఆదివాసీల పక్షాన ని లబడాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి దెబ్బ రాష్ట్ర క మిటీ తరపున విజ్ఞప్తి చేశారు. నేడు తాంసి మండలంలోని మహారాష్ట్ర నుంచి వలస వ చ్చి ఆధార్ కార్డు రేషన్ కార్డ్ మరియు ఎస్టి కుల ధ్రువకరణ పాత్రలు సంపాదించుకొని మా విద్యా ఉద్యోగ ఉపాధి కోల్పో యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై ఎ మ్మార్వోదృష్టి సారించి వారికి కులదుర్వికరణ పత్రాలు జారీ చేయకూడదని, ఆదివాసి పక్షా న తమరికి విజ్ఞప్తి చేస్తున్నమ న్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలకు ఆతీతంగా శాంతి యుతంగా రాజ్యాంగ బద్ధంగా మనకు న్యాయం జరిగే వరకూ పోరాడదమని ప్రతి ఒక్కరు కూడా ఈ పోరాటాన్ని సహక రించాలని కోరారు

## బోథ్ బిజెపికి బిగ్ షాక్ ఇచ్చిన ఎమ్మెల్యే

**బీఆర్ఎస్ లో చేరిన బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు**

**గులాబీ కండువా కప్పి ఆహ్వా నించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి) బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కి ఎమ్మెల్యే అనిల్ జా దవ్ బిగ్ షాకిచ్చారు. నెరడి గొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మంగళ వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ



క్షంలో బీ ఆర్ఎస్ పార్టీలో చేరా రు. వీరితో పాటు కిసాన్ మో ర్చా మండల కార్యదర్శి ఉయి క గంగాధర్, మండల ఉపాధ్య క్షుడు గస్కంటి సంజీవ్, బిజెపి నాయకులు చెట్పల్లి సంతోష్, రవి తదితరులు గులాబీ కండు వా కప్పుకున్నారు. ఈ సంద ర్భంగా నెరడిగొండ మండల కేం ద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. అనంతరం కిసాన్ మోర్చా అధ్యక్షుడు చె ట్పల్లి వెంకటేష్ మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వ మని అనిల్ జాదవ్ నాయక త్వంలోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుంద ని నమ్మి పార్టీలో చేరడం జరి గిందన్నారు. అనంతరం ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ విజయ ఢంఖా మోగియ్యనుందని,ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని పా ర్టీ బలోపేతానికి కృషి చేయాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, నాయకులు సా బ్లే సంతోష్ రాథోడ్ రాజశేఖర్, రాథోడ్ సురేందర్, గులాబ్, ల క్ష్మణ్, గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ మురళి, గోపి, వెంకట రమణ, చవాన్ రాంకుమార్ లతో పాటు తదితరులు ఉ న్నారు.

## బీసీలో ఉన్న కులాలన్నిటికీ సంఘభవనాలు

**మూడు నెలల్లో పూర్తిచేసి అప్పగిస్తాం**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి): బీసీ సంఘం లోని 33 కులాల న్నీ ఒకే వేదికగా ఉండి కార్యక లాపాలు నిర్వహించేందుకు బీసీ కుల సాముదాయ భవన నిర్మాణ



పనులను 3 నెలల్లో పూర్తి చేసి ఆయా కులసంఘా లకు భవనాలను అప్పగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ తెలిపారు.ఆదిలాబాద్ లో బీసీ కుల సంఘాల భవన నిర్మాణ సముదాయాన్ని బీసీ సంఘం నాయకులతో కలిసి మంగళ వారం ఎమ్మెల్యే పరిశీ లించా రు. ఈ సందర్భంగా పనుల పు రోగతి తదితర అంశాలను అ డిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా భవవంలో కలియ తి రుగుతూ పనులను పరిశీలిం చారు. ఈ మేరకు ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ ప నులను మూడు నెలల్లో పూర్తి చేసే దిశగా అధికారులు సైతం చర్యలు చేపట్టాలని సూచిం చారు. మరో మూడు, నాలు గు బీసీ లోని కుల సంఘాల భవనాలకు సైతం ఇదే ప్రాంతా ల్లో భవనాలు నిర్మించేందుకు మరో 60 లక్షలతో అడ్మిని స్ట్రే ష న్ అనుమతి కోసం కృషి చే యడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం సైతం చేపట్టేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. వెనుకబడిన బీసీ కు లాల అభివృద్ధి కోసం, స్కిల్ డె వలప్మెంట్ కోసం కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు సంయుక్తంగా కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుం దన్నారు. బీసీ సంఘం ప్రతిని ధులు చిక్కాల దత్తు, నర్సా గౌ డ్, అశోక్, నర్సములు, పలు వురు బీజేపీ నాయకులు ఆకు ల ప్రవీణ్, ధోని జ్యోతి, నగేష్, రాకేష్, రాజన్న, గంగాధర్ ఉ న్నారు.

## ఐటిడిఎ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 15 కోట్లు మంజూరు

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**

ఖానాపూర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): శిథిలావస్తకు చేరిన ఉట్నూర్ ఐటిడిఎ కార్యాలయ భవన పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ప్రత్యేకంగా నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశారు ప్రభుత్వం ఆమోదించి ఐటిడిఎ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 15కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు నాలుగు దశబ్దాలా క్రితం



నిర్మించిన ఐటిడిఎ కార్యాలయ భవనం శిథిలావస్తకు చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సంక్షేమం కోసం ఐటిడిఎ ద్వారా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా రోడ్లు, భవనాలు, విద్య, వైద్యం మెరుగు పర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటు,అభివృద్ధికి నిధులు తీసుకోరావడం జరిగిందన్నారు రవాణా, విద్య, వైద్య సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ గిరిజన సంఘాలు హర్షం వెలిబుచ్చాయి భవనాలకు అదనపు సదుపాయాలు కల్పించేందుకు ఉట్నూర్ లోని గిరిజన భవన్కు మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 50లక్షలు, నిర్మల్ జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ కు రూ. 50 లక్షలు మంజూరు జరిగింది

## బతుకమ్మ గద్దెను కారుతో ఢీ కొట్టిన పంచాయతీ సెక్రటరీ

**ఎస్పీ కి గ్రామస్తుల ఫిర్యాదు**

**పంచాయతీ కార్యదర్శి పై కేసు నమోదు**

**జందాపూర్ గ్రామంలో ఘటన**

**మహిళా కార్యదర్శి పై శాఖ ప ర మైన చర్యలకు ఉ న్నతాధి కారులకు సిఫార్సు**

**ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి): బతుకమ్మ సంబరాలలో అప శృతి చోటుచేసుకుంది. గ్రామా నికి చెందిన పంచాయతీ సెక్రె టరీ నేరుగా బతుకమ్మ గద్దెపై నుంచి కారును తీసుకెళ్లి ఇంకే ముంది ఆ గ్రామానికి చెందిన మహిళలు కోపోద్రేక్తులయ్యా రు. వెంటనే పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఈ ఫిర్యాదు మేర కు పోలీసులు ఆ మహిళా కా ర్యదర్శి పై కేసు నమోదు చేశా రు. అంతేకాదు శాఖ పరమైన చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. వివరాలు ఇ లా ఉ న్నాయి. అదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ పంచాయతీ సెక్రెటరీ గా పని చేస్తున్న సుల్తానా బేగం సోమ వారం ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ ఫిర్యాదు మేర కు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పంచాయతీ సెక్రెటరీ సుల్తానా బేగంపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టడం జరు గుతుందని ఆదిలాబాద్ రూర ల్ సీఐ కె ఫణిధర్ తెలియజే శారు. ఈ ఘటనపై మహిళా పై, శాఖ పరంగా మహిళ పై అ ధికారులకు



గ్రామం లో ఉదయం సమయంలో నిర్ల క్ష్యంగా వాహనాన్ని కారు ను నడిపి ఎస్సీ కాలనీలో ఉన్న బ తుకమ్మ గద్దె పైనుండి వాహనా న్ని తీసుకువెళ్లారు. దీంతో బ తుకమ్మ గద్దె పాక్షికంగా కూలి పోయింది. దీంతో మహిళలతో నిర్లక్ష్యంగా సమాధానం చెబు తూ, మహిళల పట్ల బతుకమ్మ పట్ల దుర్భాషలాడిన సంఘట నపై మహిళల నివేదికను పంప నునట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ఇతరులకు ప్రమాదం కలిగేలా సాంప్ర దా యంగా జరుగుతున్నటువంటి పండుగలను అవమానించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు కిట్స్ పంపిణీ

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)






జిల్లా కేంద్రం లోని ఎస్ టి యు భవన్ లో మంగళవారం లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బా ధితులకు కిట్స్ పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతథులుగా జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ లు పాల్గొన్నారు . వర ద బాధితులకు అందజేశారు.

## ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి): వర్షాకాలం నేపథ్యం లో గ్రామీ ణ





ప్రాంతాలలో సీజనల్ వ్యా ధులు ప్రబలతున్న దృష్ట్యా ప్ర త్యేక వైద్య శిబిరాలను ఏర్పా టు చేయడం జరిగిందని,వీటిని ప్రజలు సద్వినియోగం చేసు కో వాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రాథమిక పాఠశాల (ఎంపిపి), పాత తోషం గ్రామంలో శ్రీ మ దన్ గిత్తే, జై దేవి మెడికల్, గుడిహత్నూర్ వారి సౌజన్యం తో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చే సిన సందర్భంగా ముఖ్య అతి థులు గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్.పీ. అఖిల్ మ హాజన్ లు పాల్గొని కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం ప్రత్యేకతలతో ఏర్పాటు నిపుణులైన వైద్యులచే అన్ని ర కాల వ్యాధులకు



పరీక్షలు బీపీ, షుగర్, వైరల్ జ్వరాల పరీక్షలు రక్తపరీక్షలు, స్కానింగ్ సదుపా యం,అవసరమైన మందుల ఉచిత పంపిణీ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభు త్వ ఆసుపత్రులు, రిమ్స్ సేవల ను ప్రజలు వినియోగించు కో వాలని, అనారోగ్య బారిన ప డిన మా తల్లిదండ్రులను రిమ్స్ లోనే వైద్య చికిత్సలు చేయిం చుకోవడం జరిగిందనీ ఈ సం దర్భంగా కలెక్టర్ తెలిపారు.అం తకు ముందు కలెక్టర్, ఎస్పీల ను గ్రామ ప్రజలు మేళతాళాల తో ఘణంగా స్వాగతం పలికా రు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంఎచ్ఓ, తహశీల్దార్ ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

**ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు**

**రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం**

**మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు**

మంచిర్యాల,సెప్టెంబర్23: గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

# సింగరేణి అభ్యున్నతికి కృషి

**కాకా నుంచి నేటి వరకు ప్రత్యేక శ్రద్ధ: వివేక్**

పెద్దపల్లి,సెప్టెంబర్23 : సింగరేణి సంస్థ లాభాల్లో ఉండడానికి దివంగత నేత, తన తండ్రి కాకా వెంకటస్వామి కారమణని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కాకా నుంచి తన తనయుడి వరకు సింగరేణి ఉన్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని శాంతి నగర్ ఏరియాలో ఉన్న దుర్గా మాత మండపంలో మంత్రి వివేక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్‌కి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. 1995లో సింగరేణి నష్టాల్లోకి వెళితే ఆనాటి కేంద్ర మంత్రి, తన తండ్రి కాకా వెంకటస్వామి ప్రధానిని ఒప్పించి సింగరేణికి రూ.10 వేల కోట్లు- సహకారం అందించారని గుర్తు చేశారు. ఇవాళ సింగరేణి లాభాల్లో ఉందంటే దానికి కారణం కాక వెంకటస్వామి అని అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కాకా వెంకటస్వామి నుంచి తన కుమారుడు, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వరకు కృషి చేస్తున్నారని చెప్పారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్న కాలంలో రామగుండం ఫెర్టిలైజర్ కంపెనీ మూతపడితే.. దానిని తెరిపించడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.6 వేల కోట్ల ఆర్థిక సహాయం అందేలా చూశానని గుర్తు చేశారు.